# తెలంగాణ కిరణం

మంగళవారం, ఆగష్టు 13, 2024

ప్రజల కోసం - మా అక్షరం

సంపుటి : 14 సంచిక : 88 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


## సుప్రీంలో కవితకు
# దక్కని ఊరట

- మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ
- విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన ధర్మాసనం



**న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్

2లో



# కొరియాలో
# సీఎం రేవంత్ బృందం పర్యటన


- ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ సంస్థతో చర్చలు - మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత

**సియోల్ :** దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మోటార్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీంట్లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు ఎలక్ట్రికల్ వాహనాలు సహా అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సదుపాయం ఉండేలా ప్రణాళికలు రచిస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని విస్తరించాలని హ్యుందాయ్ తెలిపింది. భారతీయ వినియోగదారుల కోసం బెంచ్‌మార్క్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హ్యుందాయ్ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి బృందానికి తెలిపారు. హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ హెచ్ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళిక చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో తెలంగాణలో వ్యాపారం చేసేందుకు హెచ్ఎంఐఈ వంటి అత్యుత్తమ కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం ప్రస్తుతం కొరియాకు చేరుకొని అక్కడ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. కొరియా పర్యటనలో భాగంగా బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని కోరారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి

2లో

# మీకున్న అర్హతేంటి.?

- కోర్టుకెక్కిన స్మిత విధానం




**హైదరాబాద్** తెలంగాణ ఐఏఎస్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ స్మితా సబర్వాల్ ఈమధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అఖిల భారత్ సర్వీసుల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా..? అంటూ ట్విట్టర్‌లో ఆమె చేసిన పోస్టు నెట్టింట పెద్ద దుమారాన్ని రేపగా అది ఇంకా చల్లారలేదు. దివ్యాంగుల రిజర్వేషన్లపై స్మితా సబర్వాల్ చేసిన పోస్టులపై నెటిజన్లే కాకుండా దేశంలోని చాలా మంది మాజీ ఐఏఎస్‌లు, ప్రజా ప్రతినిధులు స్పందించటమే కాదు ముక్తకంఠంతో వ్యతిరేకించారు కూడా. అయితే ఆమె మాత్రం తన అభిప్రాయాన్ని ఇప్పటికి కూడా మార్చుకోకుండా తాను చేసిన స్టేట్‌మెంట్‌కే కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలోనే స్మితా సబర్వాల్ చేసిన కామెంట్లపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దివ్యాంగులపై స్మితా సబర్వాల్ చేసిన స్టేట్ మెంట్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని సామాజికవేత్త వసుంధర రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో పిల్ దాఖలు చేశారు. యూపీఎస్సీ ఛైర్మన్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను సవాలు చేసేందుకు పిటిషనర్‌కు ఉన్న అర్హత ఏంటని ప్రశ్నించింది. అయితే పిటిషనర్ ఒక దివ్యాంగురాలు అని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. దీంతో ఈ పిటిషన్‌పై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే చాలా మంది ప్రజాప్రతినిధులు, మాజీ ఐఏఎస్‌లు అభ్యంతరం వ్యక్తం చేయగా ఎంతో మంది దివ్యాంగులు రోడ్డుకెక్కి తమ నిరసన వ్యక్తం చేశారు. ఇక నెట్టింట వచ్చిన వ్యతిరేకతా అంతా ఇంతా కాదు.

2లో

## తెలుగు రాష్ట్రాలకు
# వర్ష సూచన

- అప్రమత్తం చేసిన వాతావరణ శాఖ




**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణలో 2 రోజుల పాటు వానలు పడతాయని సూచించింది. నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెంలో వర్షాలు పడతాయని పేర్కొంది. ఇక భాగ్యనగరం హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. సికింద్రాబాద్‌లో కూడా వర్షాలు పడతాయని పేర్కొంది.నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వర్షంలో ముందుకు కదలలేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు ఆకాశం మేఘావృతమై ఉంది. భారీ వర్షం కురుస్తుందని ఐఎండీతెలిపింది.

2లో

## జైలు నుంచి లెఫ్టినెంట్
# గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

- జైలు అధికారుల అభ్యంతరం



**న్యూఢిల్లీ** అరవింద్ కేజ్రీవాల్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇప్పటికే ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయిన ఆమ్ ఆద్మీ చీఫ్ కన్వీనర్ గత కొన్ని నెలలుగా తీహార్ జైలులో ఉంటున్నారు. మొదట ఈడీ అరెస్ట్ చేయగా ఆ తర్వాత సీబీఐ కూడా అదుపులోకి తీసుకుంది. ఇక ఈడీ కేసులో బెయిల్ లభించినా సీబీఐ కేసులో ఊరట లభించకపోవడంతో జైలులోనే ఉన్నారు. ఈ క్రమంలోనే జైలు నిబంధనల ఉల్లంఘనలకు అరవింద్ కేజ్రీవాల్ పాల్పడ్డారని జైలు అధికారులు పేర్కొంటున్నారు. అయితే జైలులో ఉన్న కేజ్రీవాల్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు తాజాగా ఒక లేఖ రాశారు. అయితే ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీహార్ జైలు అధికారులు పేర్కొనడం ప్రస్తుతం పెను సంచలనంగా మారింది. అయితే ప్రస్తుతం జైల్లో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ గవర్నర్‌కు రాసిన లేఖలో స్వాతంత్ర వేడుకల గురించి ప్రస్తావించడమే ఇప్పుడు కొత్త సమస్యకు కారణం అయింది. జైలు నిబంధనలను కేజ్రీవాల్ ఉల్లంఘించారంటూ జైలు అధికారులు ఆరోపిస్తున్నారు. జైలు నిబంధనల ప్రకారం కస్టడీలో ఉన్న వ్యక్తి తన వ్యక్తిగత విషయాలకు సంబంధించిన వాటిని మాత్రమే రాసే లేఖలో పేర్కొనాల్సి

2లో

## తెలంగాణ పర్యటకానికి
# విస్తృత ప్రచారం

- త్వరలో ఖమ్మం ఖిల్లాకు రోప్ వే
- ఉప ముఖ్యమంత్రి భట్టి



**ఖమ్మం** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఖిల్లాను పరిశీలించిన అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏడాది కాలంలోనే రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిని చూస్తారు. పర్యాటక రంగం అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తాం. తెలంగాణ పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించి ప్రపంచ పటంలో స్థానం కల్పిస్తాం.
ఏ జిల్లాకు వెళితే ఆ జిల్లాలో మంత్రులు, ఎశ్రీజీ లను తీసుకొని పర్యాటక ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం కల్పించాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి నిర్ణయించడం అభినందనీయం అన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే వారు మహబూబ్నగర్ జిల్లాలో కార్యక్రమం పూర్తిచేసుకుని ఖమ్మం జిల్లాలో ప్రారంభించారని వివరించారు. నెలకు ఒకసారి మంత్రులు ఎమ్మెల్యేలు ఆయా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో కుటుంబాలతో సహా బస చేయాలని మంత్రిగారు నిర్ణయించడం మంచి విషయం అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. కిన్నెరసాని నుంచి భద్రాచలం వరకు అడవులు ఎకో టూరిజానికి అనువుగా ఉన్నాయని తెలిపారు.

2లో

## మెడికో హంతకులను
# వదిలేది లేదు

- ఎంతటి వారున్నా శిక్షించి తీరుతాం
- అవసరమైతే కేసు సిబిఐకి అప్పగిస్తా
- కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం మమత



**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్ లో జూనియర్ మెడికో మర్డర్ పై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోమవారం ఉదయం మృతురాలి ఇంటికెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మమత.. కేసును వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు.

2లో

# పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు

- ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి - 15న తొలిసారి జెండా ఎగురేయనున్న సిఎం రేవంత్



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్ర్య వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకుమారి సోమవారం పరిశీలించారు.అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా

2లో

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

- ఎక్కడ చూసినా జ్వరపీడితులే
- ఆస్పత్రుల్లో బెడ్లు దొరకని పరిస్థితి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు




**హైదరాబాద్:** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్స్ మాని.. ఇప్పటికైనా పరిపాలనపై దృష్టి పెట్టాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఇవాళ రాష్ట్రంలో పరిపాలన ఆగమాగమైపోయిందని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఆ జ్వరాలతో ప్రజలు ప్రాణాలు విడుస్తున్నారు. హాస్పిటల్స్‌లో బెడ్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. బెడ్లు దొరక్క చిన్న పిల్లలు కూడా చనిపోతున్నారు. ప్రజ్వల్

2లో

# యాదగిరిగుట్ట కొండపైన "పుష్కరిణి" ప్రారంభోత్సవం

**- స్వామి వారి అఖండ దీపం ప్రారంభం - యాదగిరిగుట్ట కొండపైన పూర్వ వైభవం తీసుకొస్తాం.. - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు12, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట కొండపైన ఆదివారం విష్ణు పుష్కరిణి,అఖండ దీపాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ముందుగా స్వామివారి వద్ద సంకల్పపూజ చేసి,స్వామి వారి పుష్కరిణిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత,దంపతులు సంకల్ప స్నానం చేశారు.ఆ తర్వాత స్వామి వారి అఖండ దీపాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ టీడీపీ పగ్గాలు

## నారా లోకేష్‌కా..బ్రాహ్మణికా.!

**హైదరాబాద్** తెలంగాణ తెలుగు దేశం పార్టీ బాధ్యతలు నారా లోకేశ్‌కి అప్పగించే అవకాశం ఉందా? నారా బ్రాహ్మణిని వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తారా? ఇదీ.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకి రిపోర్టర్లు అడిగినా ప్రశ్న. మీ ఆలోచనా విధానాలు చాలా ఫాస్ట్ ఉన్నాయి. మీ అంత వేగంగా మేం ఆలోచించడం లేదు. అక్కడైనా, ఇక్కడైనా తెలుగు జాతి బాగుండాలని కోరుకునే వ్యక్తి నేను అని చంద్రబాబు స్పందించారు. ఈ కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ ఏపీకి పరిమితం అయింది. 2014 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో పోటీచేసి.. గ్రేటర్‌లో కీలక స్థానాలను కైవసం చేసుకున్న టీడీపీ, ఆ తర్వాత పక్కకు తప్పుకుంది.2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జట్టుకట్టి మహాకూటమి పేరుతో ప్రజల్లోకి వెళ్లగా రెండుస్థానాలు గెలిచింది. ఆ ఎన్నికల్లో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిపోవడంతో క్యాడర్ చెరో దారి చూసుకున్నారు. విభజనకు ముందు తెలంగాణ, రాయలసీమ, కోస్తాంధ్ర మూడు ప్రాంతాల్లో గట్టి పట్టున్న టీడీపీకి.. విభజన తర్వాత తెలంగాణకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అలా టీటీడీపీ అధ్యక్షుడిగా ఎల్ రమణను నియమించారు. 2014ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చినా? తెలంగాణలో మాత్రం అనుకున్న ఫలితాలు రాలేదు. 2018ఎన్నికల తర్వాత టీడీపీ పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఎల్ రమణ బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ సీనియర్ నేత బక్కని నర్సింలుకు తెలుగు దేశం బాధ్యతలు అప్పగించారు. ఆయన సారథ్యంలోనూ టీటీడీపీ అభివృద్ధి దిశ వైపు నడుస్తున్న తరుణంలో ఆయనను పదవి నుండి తొలగించారు. టీడీపీ మరింతగా ప్రాభవం కోల్పోయింది.



**కాసానికి అప్పగించినా ఫలితం శూన్యం.**

2019లో ఏపీలోనూ తెలుగు దేశం పార్టీ ఓడిపోవడంతో తెలంగాణలోనూ ఆ పార్టీ గడ్డుపరిస్థితులు ఎదుర్కొంది. నేతలు పార్టీ మారినా. ఏళ్ల తరబడి టీడీపీ సిద్ధాంతాన్ని నమ్ముకుని వెన్నంటే ఉండే కార్యకర్తలు తెలుగు దేశానికి వెన్నెముకగా నిలిచారు.అదే.. ఇప్పటికీ తెలంగాణలో టీడీపీకి బలమైన క్యాడర్ ఉండేలా చేసింది. ఏపీలో కూడా ఓడిపోవడంతో పార్టీ అధ్యక్ష బాధ్యతలను బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు అప్పగించారు. అయితే 2024 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయొద్దని టీడీపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆయన తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. అలా వరుసగా పార్టీ అధ్యక్షులే ఇతర పార్టీల్లోకి జంప్ కావడంతో క్యాడర్ మరింత డీలా పడింది.

**ఏపీ గెలుపుతో జోష్.**

ఏపీలో అయిదేళ్ల అరాచకపాలనను అంతమొందిస్తూ.. టీడీపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేపట్టింది. ఇక తెలంగాణపైనా ఫోకస్ పెడతామన్న చంద్రబాబు.. అందుకు తగినట్లే అడుగులు వేస్తున్నారు. శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కి వచ్చిన ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. టీటీడీపీలో పాత కమిటీలను రద్దు చేస్తూ నిర్ణయించారు. పార్లమెంట్, అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారిగా ఉన్న కమిటీలను రద్దు చేశారు. ఏపీ, తెలంగాణలలో ఒకేసారి కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. కమిటీల ఏర్పాటు అనంతరం టీటీడీపీ అధ్యక్షుడిని ప్రకటిస్తారని సమాచారం. అయితే తెలంగాణలోనూ పునర్వైభవం సాధించాలని చూస్తున్న టీడీపీ ఈసారి పెద్ద నేతలనే రంగంలోకి దింపాలని చూస్తోంది.

టీటీడీపీ అధ్యక్ష బాధ్యతలను నారా బ్రాహ్మణి లేదంటే నారా లోకేష్‌కి ఇస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని రిపోర్టర్లు ప్రశ్నించగా.. బాబు కూడా నవ్వుతూ సమాధానమిచ్చారు. చంద్రబాబే రంగంలోకి దిగడంతో తెలంగాణలో టీడీపీకి పునర్వైభవం రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ తెలుగు తమ్ముళ్లు.

# ప్రారంభించారంతే..!

**- ఎన్నికల ముందు హడావుడిగా పనులు**

**- పుస్తక ప్రియులకు తప్పని కష్టం**



**శ్రీకాళహస్తి :** గత వైకాపా ప్రభుత్వంలో పాలకుల ఆర్భాటపు ప్రారంభోత్సవాలకు ఇదో మచ్చుతునక భవనం ప్రారంభించి ఆరు మాసాలు గడుస్తున్నా నేటికీ అందుబాటులోకి రాకపోవడం గమనార్హం శ్రీకాళహస్తి పట్టణంలో ఏళ్ల తరబడి చాలీచాలని ఇరుకు గదుల్లో అద్దె భవనంలో ప్రథమ శ్రేణి గ్రంథాలయం నిర్వహిస్తూ వచ్చారు సొంత భవన నిర్మాణం కోసం 2014 ఫిబ్రవరిలో అప్పటి ఎమ్మెల్యే బొజ్జల గోపాల కృష్ణారెడ్డి గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కన్నయ్య నాయుడు నేతృతంలో పంచాయతీరాజ్ అతిథి గృహం పక్కన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు మై కాపా అధికారంలోకి వచ్చాక ఈ స్థలంపై పలువురు కన్నేశారు దీనిపై కథనాలు రావడంతో ఎట్టకేలకు భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూ1.09 కోట్ల భయంతో నిర్మించిన భవనాన్ని ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రారంభించారు గ్రంథాలయ మార్పుకు సంబంధించి అధికారులు ఆదేశాలు ఇవ్వలేదు నిర్మాణం పూర్తయిన భవనం అందుబాటులోకి రాకపోవడంతో అవస్థలు తప్పడం లేదని పుస్తక ప్రియులు వాపోతున్నారు

## తెలంగాణ పర్యటకానికి విస్తృత ప్రచారం

నేలకొండపల్లిలోని బౌద్ధ స్తూపం మొదలు జమలాపురం మీదుగా భద్రాచలంలోని సీతారాముల ఆలయం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలో ఖిల్లా కు రోప్ వే కావాలన్న డిమాండ్ సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉందని తెలిపారు. రోప్ వే నిర్మాణానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుమతులు ఇస్తూ వెంటనే సంతకాలు చేశారని త్వరలోనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని వాటిని కొద్ది నెలల్లోనే పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. పర్యాటకాన్ని ప్రచారం చేసేందుకు నేలకొండపల్లి బౌద్ధ ఆరామాల వద్దకు జపాన్ లాంటి దేశాల నుంచి బుద్ధిష్టులను ఆహ్వానించాలన్నారు. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు వచ్చి స్థానికంగా ఆదాయం పెరిగి యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ కు కేంద్రం. ఆ ఉద్యోగులు నెలకు ఒకసారి సెలవు దొరికితే ప్రశాంతంగా గడిపేందుకు అడవుల్లో ట్రెక్కింగ్, వాకింగ్ ట్రాక్, రిసార్ట్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. వారానికి లేదా నెలకు ఒకసారి ఆటవిడుపు కోసం ఈ పర్యాటక ప్రాంతాలు ఉపయోగపడతాయన్నారు. ఆటవిడుపుతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తే పని చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంత్రి జూపల్లి నాయకత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం దేదీప్యమానంగా వెలుగుందుతుందన్నారు.

## కొరియాలో సిఎం రేవంత్ బృందం పర్యటన

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచస్థాయి కంపెనీలకు అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. యంగాన్ కార్పొరేషన్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్‌రెడ్డి వారికి వివరించారు. సీఎం పిలుపునకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. అంతకముందు కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకటైన ఎల్.ఎస్.గ్రూపు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ప్రఖ్యాత ఎల్‌జీ గ్రూపు వ్యవస్థాపకులైన ఎల్.ఎస్. గ్రూపు కుటుంబాన్ని కలవడంతోనే కొరియా పర్యటన ప్రారంభం కావడంపై సీఎం హర్షం తెలిపారు. ఎలక్ట్రిక్ కేబుల్స్, బ్యాటరీల తయారీ, గ్యాస్, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు ఎల్ఎస్ గ్రూపు ఆసక్తి కనబరుస్తోంది.సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకున్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు దక్షిణ కొరియాలోని సియోల్ చేరుకున్న ఆయన.. వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు.. ఇందులో భాగంగా ఆయన ఎల్ఎస్ (ఎల్‌జీ) గ్రూప్ ఛైర్మన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన, బ్యాటరీల ఉత్పత్తిలో పెట్టుబడులపై చర్చించారు. త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు ఎల్ఎస్ గ్రూప్ బృందం అంగీకరించింది. మరోవైపు కొరియా టెక్స్‌టైల్ పరిశ్రమ సమాఖ్యతో సీఎం రేవంత్‌రెడ్డి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కొరియా పెట్టుబడులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎనిమిది రోజుల పాటు అమెరికాలో సీఎం జరిపిన పర్యటన విజయవంతమైందని తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సీఎం నిర్వహించిన సమీక్ష సమావేశాల ఫలితంగా.. 19 కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో రూ.31,532 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు 50కి పైగా వాణిజ్య సంస్థలతో సమావేశమైందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, విద్యుత్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు పెట్టే దిశగా పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయని తెలిపింది.

## సుప్రీంలో కవితకు దక్కని ఊరట

ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుపున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచూ?డాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం.ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని... అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుపు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుపు న్యాయవాది తప్పుబట్టారు. కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని.. మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

ఆదివారం రాత్రి పలుప్రాంతాల్లో రికార్డు స్థాయి వర్షం పడింది. ఉస్మానియా యూనివర్శిటీ ప్రాంతంలో సుమారు 90 మిల్లీమీటర్ల రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. ఎన్‌సీహెచ్ కాలనీలో 87.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అడిక్‌మెంట్‌లో 80.8 మిల్లీమీటర్లు.. బౌద్ధనగర్‌లో 80.9. మి.మీ. బారీ వర్షం కురిసింది. ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే నాలుగైదు జిల్లాలకు అధికారులు అరెంజ్ అలెర్టు జారీ చేశారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీకి సంబంధించి సోమవారం సాయంత్రం, రానున్న రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నిన్న అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం 7 గంటల వరకు హైదరాబాద్ నగర ప్రాంతాలు షేక్‌పేట, టోలీ చౌక్, ఉత్తరపల్లి, రాజేంద్ర నగర్, లంగర్ హౌస్, ఉస్మానియా, తార్నాక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అలాగే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మణికొండ, హైటెక్‌సిటీ, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఫిలింనగర్, భరత్‌నగర్, బోరబండ, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, కోఠి ప్రాంతంలో కుండపోత వాన పడింది. ఉప్పల్, ఎల్‌బీనగర్, ఎస్ఆర్ నగర్‌లోనూ వర్షం దంచికొట్టింది. భారీ వర్షంతో పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. ఈ క్రమంలో పలుచోట్ల వాహనదారులు తమ వాహనాలను రోడ్డు పక్కన నిలిపివేశారు.

## మెడికో హంతకులను వదిలేది లేదు

ఆగస్టు 18 నాటికి పోలీసులు దర్యాప్తు పూర్తి చేయకపోతే సీబీఐకి అప్పగిస్తామని తెలిపారు. కేసులో ఎంతమంది నిందితులున్నా..వారందరినీ ఆదివారంలోగా అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె పోలీసులకు డెడ్ లైన్ విధించారు. మరో వైపు మెడికో మర్డర్ పై ఆందోళనలు మరింత ఉధృతమవుతున్నాయి. ఖీఉ కర్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సందీప్ ఘోష్ తన పోస్టుకు రిజైన్ చేశారు. అటు దేశ వ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్ల భద్రతకు కేంద్రం ప్రోటోకాల్ రిలీజ్ చేయాలని ఫోర్డా డిమాండ్ చేసింది. అటు బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించాలని ఫోర్డా స్పష్టం చేసింది.

## పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు

బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

## జైలు నుంచి లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

ఉంటుంది. కానీ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాసిన కేజ్రీవాల్ అందులే తన వ్యక్తిగత విషయం కాకుండా ఢిల్లీ ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను ప్రస్తావించారు. ఆగస్ట్ 15 వ తేదీన నిర్వహించనున్న స్వాతంత్ర వేడుకల్లో సీఎం జెండా ఎగురవేయాల్సి ఉండగా ప్రస్తుతం తాను జైలులో ఉన్నందున తన తరఫున ఢిల్లీ మంత్రి, ఆప్ నేత అతిషీ మార్లేనా జెండాను ఎగురవేస్తారని ఎల్జీకి రాసిన లేఖలో కేజ్రీవాల్ వెల్లడించారు. ఇది పూర్తిగా జైలు నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని అందుకే ఈ లేఖ బయటకు వెళ్లలేదని తీహార్ జైలు వర్గాలు వెల్లడించాయి. అయితే వినయ్ కుమార్ సక్సేనాకు కేజ్రీవాల్ రాసిన ఈ లేఖ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయానికి చేరుకోలేదు. అయినప్పటికీ అందులోని విషయాలు ఎలా బయటికి వచ్చాయి అనే విషయం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో కేజ్రీవాల్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని జైలు అధికారులు ఆరోపిస్తున్నారు. జైలు నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తించకపోతే కఠిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తీహార్ జైలు అధికారులు పేర్కొంటున్నారు.

## పల్లెల్లో పడకేసిన పారిశుద్యం

అనే 8 నెలల బాలుడు విషజ్వరంతో చనిపోయాడు. ఆసిఫాబాద్ జిల్లా గండిపేట గ్రామంలో కాశీనాథ్(32), పూజ(12) అనే ఇద్దరు వ్యక్తులు విషజ్వరాలతో చనిపోయారు. రాష్ట్రంలో దాదాపు 3 వేల డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. వేలాది మంది చికెన్‌గున్యా, వైరల్ ఫీవర్స్, విషజ్వరాలతో బాధపడుతున్నారు. హాస్పిటల్స్‌లో మెడిసిన్స్ లేవు. పసికందులను కుక్కలు పీక్కుతింటున్నాయి. ప్రజలు చాలా ఇబ్బంది పడుతూ విలవిలలాడిపోతున్నారు అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు విషాహారం తిని తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు.

గురుకులాలకు సంబంధించిన వార్త లేకుండా పేపర్లు రావడం లేదు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో సమస్యలు నిత్యకృత్యమయ్యాయి. మా హయాంలో ఏడాదికి ఒకసారి ఏదైనా జరిగితే ఈ కాంగ్రెసోళ్లు రాద్ధాంతం చేసేవారు. గురుకుల పిల్లలు అనారోగ్యానికి తీవ్ర అస్వస్థతకు గురవుతూ హాస్పిటల్‌లో చేరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కారం మెతుకుల ఆహారాన్ని పిల్లలు తింటున్నారు. మొత్తానికి తెలంగాణలో పాలన పడకేసింది. మార్కులు, స్కోరింగ్‌లు, బ్రేకింగ్‌లు, గోబెల్స్ ప్రచారాలు, దుష్ప్రచారాల మీద దృష్టి పెట్టారు. పబ్లిసిటీ స్టంట్స్ మానండి.. పరిపాలన మీద దృష్టి పెంట్టండి అని కోరుతున్నాను. పరిపాలన మీద దృష్టి పెడితే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారు. రాష్ట్రంలో విషజ్వరాలు నమోదు కావు అని హరీశ్‌రావు తెలిపారు.

# మీకున్న అర్హతేంటి.?

స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు దివ్యాంగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ ఐఏఎస్‌గా ఉండి సమాజంలో ఉన్న అసమానతలను పోగొట్టేందుకు ప్రయత్నించాల్సిందిపోయి ఇలా దివ్యాంగులను వేరు చేసి మాట్లాడటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాగా సీనియర్ ఐఏఎస్‌గా ఉన్న స్మితా సబర్వాల్‌పై ఇప్పటికే కేంద్రానికి కూడా పలువురు ఫిర్యాదు చేయగా ఇప్పుడు హైకోర్టులో కూడా పిటిషన్ దాఖలు కావటంతో ఈ వివాదం ఇంకా ముదిరేలా కనిపిస్తోంది. మరి ఈ వివాదానికి ఎక్కడ ముగింపు పడుతోందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## లోటస్ పాండ్ పాఠశాలలో
# స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు

- 12న నామినేషన్ ప్రక్రియ, దరఖాస్తుల పరిశీలన
- 13న ఎన్నికల గుర్తుల కేటాయింపు
- 14న స్కూల్ లీడర్, క్లాస్ లీడర్ ఎన్నికలు
- కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు



**జమ్మికుంట, ఆగస్టు12 (తెలంగాణ కిరణం విలేఖరి) :** విద్యార్థులలో ఎన్నికల మీద అవగాహన కల్పించడానికి, జమ్మికుంట పట్టణంలోని, లోటస్ పాండ్ పాఠశాలలో నమూనా ఎన్నికలలో భాగంగా, సోమవారం రోజున, విద్యార్థుల నుండి నామినేషన్ పత్రాలు స్వీకరించామని పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు. ఇందులో భాగంగా, నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపరు ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందే విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేయడం వంటి అంశాల పై అవగాహన కల్పించామని అన్నారు. ఎన్నికల్లో స్కూల్ లీడర్, క్లాస్ లీడర్ కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నామని, ఎన్నికల పోటీ చేసే అభ్యర్థుల నుండి సోమవారం రోజున నామినేషన్ పత్రాలు స్వీకరించామని, వాటిని పరిశీలన చేసి 13న ఎన్నికల గుర్తులు కేటాయిస్తామని, తరగతి గదులలో అభ్యర్థుల ప్రచారం ఉంటుందాని అన్నారు. ఎన్నికల్లో పని చేసే ఎన్నికల అధికారులుగా, పోలీసులుగా, వైద్య సిబ్బందిగా ఆగస్టు 14న విద్యార్థులు వ్యవహరించనున్నారని అన్నారు. ఎన్నికలు ఆగస్టు14న కాగా, స్కూల్ లీడర్, క్లాస్ లీడర్ గా ఎన్నికైన విద్యార్థులు ఆగస్టు 15న ప్రమాణ స్వీకారం ఉంటుందని, వారికి బాడ్జ్ లు అందిస్తామని, పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నడిపెల్లి శ్రీనివాస్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో నూతన స్కూల్ మేనేజిమెంట్, డెవలపమెంట్ కమిటీ ఏర్పాటు

ఇల్లందకుంట, ఆగస్టు 12 (తెలంగాణ కిరణం విలేఖరి) : ఇల్లందకుంట మండలం, టేకుర్తి ఆదర్శ పాఠశాలలో, 9 మరియు 10వ తరగతుల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని, సోమవారం రోజున నిర్వహించి. నూతన ఎస్ఎండిసి ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.శ్రీధర్ బాబు ఒక ప్రకటన లో తెలియజేశారు. కమిటీ చైర్మన్ గా కె.శ్రీధర్ బాబు కమిటీ సభ్యులు గా మండల విద్యాధికారి కె.శ్రీనివాస్ రెడ్డి, కె.సంధ్యా రాణి, పి.తిరుపతి రెడ్డి, కె.భాగ్యలక్ష్మి, ఎస్ కే.అమీన్ షరీఫ్, టి. రమేష్, కే.రాజు, ఎం.రాజు, ఎండీ.అఫ్జల్, ఎన్.మమత తో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో, పాఠశాల అభివృద్ధి అంశాల పై మరియు ఎకనామిక్స్ బోధించడానికి హెచ్ బి టి నియామకం గురించి చర్చించినట్లు కమిటీ చైర్మన్, మరియు సభ్యులు తెలియజేశారు.

## తహసీల్దార్ రమేష్ బాబును ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



జమ్మికుంట, ఆగస్టు 12 (తెలంగాణ కిరణం విలేఖరి) : జమ్మికుంట మండలం, వెంకటేశ్వర్ల పల్లె గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ఎస్సీ సెల్ బిఆర్ఎస్ నాయకులు బండారి రాజ్ కుమార్, సోమవారం రోజున, జమ్మికుంట తహసీల్దార్ రమేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో సత్కరించి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన బండారి సమ్మక్క చంద్రయ్య కుమార్తె జ్యోతి కి వివాహం జరుగగా, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కు ను, రమేష్ బాబు చేతుల మీదుగా బండారి సమ్మక్క కు అందజేశారు. లబ్ధి దారులు తహసీల్దార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా, హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, లబ్ధిదారులకు తహశీల్దార్ రమేష్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు), కే.శ్రీకాంత్, సి హెచ్ మధునయ్య, జి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## రైల్వే కార్మికుల "ఆందోళన"



**జమ్మికుంట, ఆగస్టు 12 (తెలంగాణ కిరణం విలేఖరి) :** ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్, సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ పిలుపు మేరకు సోమవారం రోజున, జమ్మికుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో, జమ్మికుంట రైల్వే స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. వారి యొక్క ప్రధాన డిమాండ్ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, కోవిడ్ కాలంలో ఇవ్వాల్సిన పద్దెనిమిది నెలల డిఏ బకాయిలు చెల్లించాలని, వెంటనే ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని, మజ్దూర్ యూనియన్ కార్మికుల ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో, నాయకులు జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ వి. రాజయ్య ,వైస్ చైర్మన్ జి. స్వప్న, బ్రాంచ్ యూత్ కన్వీనర్ పి కుమార్ స్వామి లతోపాటు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# మెడికల్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి "ఎలాంటి ఎన్నిక జరుగలేదు"

- జిల్లా కలెక్టర్, జిల్లా సహకార అధికారులకు లేఖ అందించిన సొసైటీ సభ్యులు
- సొసైటీ ఎన్నిక నిర్వహించే వరకు హడ్ హాక్ కమిటీ అధ్యక్షునిగా బి. గోవిందరావు, సెక్రటరీగా భాగ్యవతి దయానంద్, ట్రెజరర్ గా బాల గంగాధర్ కొనసాగింపు
- అధికారులకు సొసైటీ లేఖ అందించిన సొసైటీ సభ్యులు

**కరీంనగర్, ఆగస్ట్ 12, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** గత కొద్ది కాలంగా అడ్ హాక్ కమిటిగా ఉన్న మెడికల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ (రిజిష్టర్ నెం.1212/టిడి) ఈ (6) నెలల కాలంలో ఎలాంటి ఎన్నికలు నిర్వహించ లేదని ఆ సొసైటీ సెక్రెటరీ భాగ్యవతి దయానంద్ కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా సహకార అధికారికి తెలిపారు. ఈమేరకు సోమవారం ఆ సొసైటీకి చెందిన కొంత మంది సభ్యులతో కలిసి ఆమె జిల్లా అధికారులను కలిసి వివరించారు. సొసైటికి త్రీమెన్ కమిటిని ఎన్నుకున్నట్లు వేదాంతం సత్యనారాయణ అనే వ్యక్తి జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఒక లేఖను సమర్పించినట్లు తమ దృష్టికి వచ్చిందని నిజం చెప్పాలంటే, ఇప్పటి వరకు కొనసాగుతున్న హడ్ హాక్ కమిటినే కొనసాగుతుందని ఇప్పుడున్న హడ్ హాక్ కమిటి ఎన్నిక నిర్వహించే వరకు బి.గోవిందరావు అధ్యక్షునిగా, భాగ్యవతి దయానంద్ సెక్రెటరీగా, కరీంనగర్ జిల్లా జనరల్ ప్రధాన వైద్యశాలలో అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న బాల గంగాధర్ ట్రెజరర్ గా ఉన్న కమిటీయే తిరిగి ఎన్నిక నిర్వహించే వరకు కొనసాగుతుందని ఆమె తెలిపారు. తిరిగి ఎన్నిక నిర్వహించే వరకు పాత హడ్ హక్ కమిటియే కొనసాగుతుందని భాగ్యవతి దయానంద్ అధికారులకు వివరించారు.గత (6) నెలల నుండి సొసైటికి సంబంధించి అసలు ఏ సమావేశం కూడా నిర్వహించేలేదని ఒక సొసైటికి ఏ సమావేశం నిర్వహించాలన్న కనీసం (3) వారాల ముందు గా? సొసైటీ అధ్యక్షుని అనుమతితో సొసైటీ సెక్రెటరీ ఆ సొసైటీ సభ్యులకు తెలియపరచాలన్నారు. సొసైటీ సెక్రటరీగా తాను అసలు ఈ సమావేశం నిర్వాహణకు సంబంధించి తమ సొసైటీ సభ్యులకు ఎలాంటి నోటీసు కూడా ఇవ్వలేదని గత (6) మాసముల నుండి మా సొసైటికి సంబంధించిన సమావేశం నిర్వహించకపోవడంతో పాటు వేదాంతం సత్యనారాయణ అనే వ్యక్తి మెడికల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటికి సంబంధించి ఎన్నిక నిర్వహించామని ఆ ఎన్నికల్లో త్రిమెన్ కమిటిని ఎన్నుకున్నట్లు తనకు తాను ప్రకటించుకొని కొంత మంది సొసైటికి సంబంధం లేకుండా ఉన్న సభ్యులతోనే తీర్మాణ పత్రాల పై ఇంటింటికి తిరిగి తెల్ల కాగితాల పైన సంతకాలు పెట్టించడం తన దృష్టికి వచ్చిందని, అసలు ఎలాంటి ఎన్నిక జరగనప్పుడు ఈ తెల్ల కాగితాలపై పెట్టిన సంతకాలు చెల్లుబాటు కావన్నారు. సొసైటి నిబంధనల ప్రకారమైన అధ్యక్షుని అనుమతితో ఆ సొసైటీ సెక్రటరీ సభ్యులకు సొసైటి మీటింగ్ కు సంబంధించిన నోటీసులు జారీ చేయాలి, కాని తాను అసలు ఆ మీటింగ్ కు సంబంధించిన ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని, సమావేశం కూడా జరగలేదు కానీ వేదాంతం సత్యనారాయణ అనే వ్యక్తి ఈ తంతు నిర్వహించిన సంగతి తమ దృష్టికి వచ్చినందున వేదాంతం సత్యనారాయణ సమర్పించిన మెడికల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటి (రి.నెం. 1212/టిడి) త్రిమెన్ కమిటికి సంబంధించి ఎన్నికను ఆమోదించకుండా ప్రస్తుతం ఉన్న పాత హడ్ హక్ కమిటినే సొసైటి ఎన్నిక నిర్వహించే వరకు కొనసాగించాలని, ఒకవేళ తాము ఏదైనా ఎన్నిక జరుపితే మీ దృష్టికి తీసుకవచ్చిన తరువాతనే ఎన్నిక నిర్వహించి మీకు ఎన్నికకు సంబంధించిన పత్రాలు సమర్పించుతామని భాగ్యవతి దయానంద్ అధికారులకు వివరించారు. కావున ఈ విషయాలపై సమగ్ర విచారణ జరిపించి, వేదాంతం సత్యనారాయణ తీసుకవచ్చిన ఎన్నిక లేఖను ప్రక్కనపెట్టి దాని మీద సమగ్రమైన విచారణ జరిపించాలని, వేదాంతం సత్యనారాయణ తీసుకవచ్చిన త్రీమెన్ కమిటికి సంబంధించిన ఎన్నిక పత్రాలను తృణీకరించి ఆ ఎన్నికను ఆమోదించవద్దని కోరుతూ, ఇప్పటి వరకు కొనసాగుతున్న పాత హడ్ హక్ కమిటినే కొనసాగించాలని భాగ్యవతి దయానంద్ అధికారులకు సమాచారం అందించారు.



# ఘనంగా మిజన్ సొసైటీ యూనివర్సిటీ స్టూడెంట్ గ్రూప్ "ఇంటర్నేషనల్ డే"

- భూమి యొక్క పర్యావరణమును పునరుద్ధీకరించుటలో నాయకత్వము వహించి పచ్చని నిరీక్షణను నాటే ఏ ఎస్ ఈ జెడ్
- దేవుని సంఘము విశ్వవిద్యాలయ స్వచ్ఛంద సమూహం ఏ ఎస్ ఈ జెడ్ భూమి కోలుకునే దినము, ప్రపంచ వ్యాప్త కార్యకలాపములు నిర్వహిన



కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 (తెలంగాణ కిరణం ప్రతినిధి):ఏ ఎస్ ఈ జెడ్ ఏ టు జెడ్ సేవ్ ద ఎర్త్ చర్చ ఆఫ్ గాడ్ వరల్డ్ మిజన్ సొసైటీ యూనివర్సిటీ స్టూడెంట్ గ్రూప్ ఇంటర్నేషనల్ డే పురస్కరించుకొని ప్రపంచ విశ్వవిద్యాలయ విద్యాలందరితో నడిపించబడుచునటువంటి సంస్థ. దీని సందర్భంగా హైదరాబాద్ లో విశ్వవిద్యాలయ విద్యార్థులు జిహెచ్ఎంసి నేరెడ్మెట్ ట్రీపక్ వద్ద చెట్లు నాటే కార్యక్రమం చేశాము. ఉదయమున హైదరాబాద్ యొక్క జిహెచ్ఎంసి నెరెడ్మెట్ ట్రీ పార్క్ వద్ద దాదాపు 120 ఏ ఎస్ ఈ జడ్ సభ్యులు,వారి స్నేహితులు, సీనియర్లు, జూనియర్లు మూడు లేదా నాలుగు సమూహాలుగా పోగై 140 చెట్లను నాటుటకు,చెట్ల ఎదుగుదల, పర్యావరణము యొక్క శ్రద్ద వహించే ప్రాంతముల చుట్టు ప్రక్కల శుభ్రపరిచారని, కాళాశాల విద్యార్థులు సమాజంలోని స్వచ్ఛంధ కార్యక్రమంను చేయుచున్నారని విని మాజీ ప్రధానమంత్రి పీవీ.నరసింహరావు కుమారుడు పివి ప్రభాకర్ రావు, డాక్టర్ జితేందర్ రావు, స్టేట్ ప్రెసిడెంట్ ఆఫ్ జర్నలిస్ట్ యూత్ ఫెడరేషన్ సాల్మన్ రాజు మల్కాజ్గిరి క్రైమ్ సెంటర్ పోలీస్ స్టేషన్ మహేశ్వరి మల్కాజ్గిరి జిహెచ్ఎంసి సర్కిల్ మేనేజర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ ప్రాంతమును సందర్శించిన మాజీ ప్రధానమంత్రి పీవీ.నరసింహారావు కుమారుడు పివి ప్రభాకర్ రావు మాట్లాడుతూ చెట్లను నరికివేయడం ద్వారా భూమి కలుషితమైందని గత కొన్ని శతాబ్దాల నుండి మనం చెట్లను నరికివేస్తున్నాము, చెట్లను నరికివేయకూడదు. మనం చెట్లను నాటాలి ఎందుకంటే ఆదర్శవంతమైన అటవీ అవసరం 33% అయితే ప్రస్తుతం భూమిపై 24శాతం మాత్రమే ఉంది. కాబట్టి మనం చెట్లను నాటడం ద్వారా భూమిని రక్షించాలని ఆశిస్తున్నాను అని తన కృతజ్ఞతలు తెలుపుతూ స్వచ్ఛందదారులను ఉత్సాహపరిచారని, సెలవు సమయములో సంప్రదాయ అనుభూతి కొరకు మన దేశమును సందర్శించిన కొరియా సభ్యులు కూడా స్వచ్ఛంద కార్యము, దృష్టిని ఆకర్షించుటలోని పాల్గొన్నారు. భవిష్యత్తు ప్రవక్తలైన యవ్వనస్తులు ప్రపంచ పర్యావరణమును పునరుద్ధరించుటకు సరిహద్దులలో సహకరిస్తూ మంచి ప్రభావమును సాధన చేయుచున్నారనే సానుకూల విశ్లేషణ ఉన్నది. ఏ ఎస్ ఈ జెడ్ అనునది కొరియాలోని, ప్రపంచవ్యాప్తముగా వాతావరణ మార్పునకు స్పందించుట, నేర నివారణ, సమాజ సేవ,విపత్తు సహాయక చర్యలను చురుకుగా చేపట్టుచున్నది. అంతర్జాతీయ సమాజము కూడా సమ్మిళిత,స్థిరమైన సమాజమును గ్రహించుటకు విశ్వవిద్యాలయ విద్యార్థులు యొక్క ప్రయత్నములను ప్రోత్సహించుటలో కూడా మద్దతిస్తున్నది. వారు అంతర్జాతీయ పర్యావరణ బహుమతులుగా సెక్రెటరీ-జనరల్ యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కమ్బెట్ డెసెరిఫికేషన్ (యు.ఎన్.సి.సి. డి) బహుమతి, బంగారు పతక యు.ఎస్ అధ్యక్షుని స్వచ్ఛంధ సేవ బహుమతి, గ్రీన్ యాపిల్ బహుమతి మరియు గ్రీన్ వర్డల్డ్ బహుమతి, పెరు యొక్క జాతీయ అసెంబ్లీ యొక్క అధ్యక్షుని అర్హత యొక్క బహుమతి, ం ఫిలిప్పైన్స్ లోని లాస్ పిన్నస్ యొక్క మేయర్ అర్హత యొక్క బహుమతి,ముంబై, హైదరాబాద్, పూణె యొక్క మేయర్లు, అంబికాపూర్ లోని భారతదేశము యొక్క ప్రశంస బహుమతి వంటి బహుమతులను అందిస్తూ మద్దతించెను. ఏ ఎస్ ఈ జెడ్ యొక్క పునాదియైన దేవుని సంఘము ప్రపంచవ్యాప్తముగా 175 దేశములలో ఉన్న అంతర్జాతీయ సంఘము, ఈ సంవత్సరము దాని 60వ వార్షికోత్సవమును నమోదు చేసెనని, పరిశుద్ధ గ్రంథము అనుగుణముగా 'తండ్రి దేవుడు.తల్లి దేవుడు'ను విశ్వసించే 3.7 మిలియన్ల విశ్వాసులు ఉన్నారు. ఇది 2,000 సంవత్సరముల క్రితము యేసు క్రీస్తు యొక్క మాదిరిని వెంబడించి, తొలకరి సంఘము యొక్క అసలైన విధముగా 'క్రొత్త నిబంధన పస్కా'ను ఆచరించు ఏకైక సంఘము. 'నిన్నువలె మీ పొరుగువారిని ప్రేమించుడి' అనే బోధ ప్రకారముగా, రక్తదానము, పర్యావరణ శుభ్రత, ఇరుగుపొరుగు వారికి సహాయపడుట, అత్యవసర సహాయక చర్యలు వంటి సామాజిక సహకార కార్యక్రమముల కొరకు ప్రపంచవ్యాప్తముగా ఉన్న ప్రభుత్వములు, సంస్థలు నుండి 4,700లకు పైగా బహుమతులను పొందెను. చివరి నెలలో, దేవుని సంఘము పెరువియన్ అంతర్జాతీయ అసెంబ్లీ నుండి అత్యున్నమైన బహుమతియైన ఆర్డర్ ఆఫ్ మెరిట్ (సమూహ బహుమతి) పొందెను. ఇది ఆ సమూహమునకు అత్యంత గౌరవప్రదమైనదని, దేవుని సంఘముయే ఈ బహుమతిని పొందిన మొదటి మతపరమైన సంస్థ అని తెలిపారు.

# గురుకులాలా భద్రత మన అందరి బాధ్యత

- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్

**(గోదావరిఖని) ఆగస్టు 12 తెలంగాణ కిరణం విలేకరి:** గురుకులాల భద్రత మన అందరి బాధ్యత అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. సోమవారం మంథనిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ను పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మూత్రశాలలను, స్నానపు గదులను , పడక గదులను, భోజన శాలను , తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల చేతిలోనే ఈ దేశ భవిష్యత్తు ఉందని.. బాలలు విద్యపై అధిక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారిని కంటికి రెప్పల్లా కాపాడాలని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, నూతన భవనాల నిర్మాణం కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు వర్షాకాలం, శీతాకాలం దృష్ట్యా స్నానానికి వేడి నీళ్లు కావాలని అడిగారని, వారి సమస్య పరిష్కారానికి ఎన్టిపిసి హెచ్ ఆర్ అధికారులతో మాట్లాడి వేడి నీరు సరఫరా చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్వైజర్ , సమతా సైనిక దళ్ నాయకులు చందనగిరి కుమార్, ఆత్రం హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఖనిలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- దేశ స్వాతంత్రం కోసం ఉద్యమించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్**

**- జెండా ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**



**(గోదావరిఖని) ఆగస్టు 12 తెలంగాణ కిరణం విలేకరి:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక మార్కండేయ కాలనీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా పురస్కరించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్ అధ్యక్షత వహించగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్యఅతిథిగా హాజరై శ్వేతా-అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్బుద్దీన్ బాసు, ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు12 న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిసచేర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యము మా జన్మ హక్కు అని మా అంతం చూసిన - స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ నినదించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భరతమాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 88 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా - విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "చదువుతూ పోరాడుతాం - చదువుకై పోరాడుతాం" అంటూ తెలంగాణ రైతాంగ పోరాటంలో, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిన ఏకైక విద్యార్థి సంఘం ఉందంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆసాల నవీన్, గొడిసెల ప్రణీత్, గాజుల వినయ్ , మామిడి రాహుల్, అలేఖ్య, ప్రవీణ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన భరోసా సంస్థ

**- భరోసా నసీమా సేవలు అభినందనీయం ఫిషరీష్ చైర్మన్ పల్లికొండ రాజేష్**




(గోదావరిఖని) ఆగస్టు 12 తెలంగాణ కిరణం విలేకరి: స్థానిక ఒకటవ డివిజన్ రామగుండం పట్టణంలో ఫిషరీస్ చైర్మన్ పల్లికొండ రాజేష్ అధ్వర్యంలో పలువురు పుర ప్రముఖులు మరియు పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ సమక్షంలో చదువుకునే విద్యార్థుల మౌలిక వసతుల రూపకల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా శారద, కుమార్ సహకారంతో నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్స్ అందజేయడం జరిగినది. అనంతరం పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు చదువు అనేది ఎంత ప్రాముఖ్యమో విద్యార్థులు గుర్తెరగాలని భరోసా నసీమ చదువుకునే విద్యార్థుల సహాయార్థం, సౌకర్యార్థం మౌలిక వసతుల రూపకల్పనను చేపట్టడం నిజంగా చాలా అభినందనీయమని అలాగే రాబోయే రోజుల్లో వారి సేవలు మరింత మంది విద్యార్థులకు ఉపయోగపడాలని అదేవిధంగా వారి సేవలు ఏ ఒక్క ప్రాంతానికే పరిమితం కాకుండా విద్యార్థులకు అవసరమయ్యే బుక్స్, పెన్సు, ప్యాడ్స్, యూనిఫామ్, షూస్ తదితర సంబంధించిన వస్తువులను విస్తృతం చేయాలని అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సౌకర్యార్థం విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేస్తున్నారని వారు చేస్తున్న సేవలు చాలా అభినందనీయమని అంకితభావంతోని చదువుకుని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగితే ఆ సంతృప్తి తనను ముందుకు తీసుకెళుతున్నదని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ మాట్లాడడం జరిగినది. ఈదునూరి హరి ప్రసాద్ మాట్లాడుతూ రామగుండం ఒకటవ డివిజన్లో నిరుపేద విద్యార్థులకు బుక్స్ మరియు పెన్సు పంపిణీ కార్యక్రమం చేపట్టిన భరోసా నరసింహ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని విద్యా దానం మహాదానం ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన భరోసా సేవలు చిరస్మరణీయమని అలాగే రానున్న రోజుల్లో పలుప్రాంత విద్యార్థుల సహాయార్థం వారి సేవలు విస్తృతం చేయాలని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత ఇలాంటి చదువుకు ఉపయోగపడే కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టాలని సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భరోసా గారి సేవల పట్ల అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు సాదు రమేష్, గున్నాల శ్రీనివాస్, కల్లెడ గట్టు మల్లేష్, ప్రణయ్, ధర్మాజి సాయి, పల్లికొండ మల్లయ్య, సాబీర్, జమీర్, హైమద్,చింటు దాతలు కే శారద కుమార్ పద్మ అరుణ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీ ప్రజావాణికి 13 ఫిర్యాదులు



**గద్వాల, ఆగస్టు 12, (తెలంగాణ కిరణం):** శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై, బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. ప్రజావాణి నీ పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను ఓపికగా విని పిర్యాదుల పరిష్కరానికి ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు ఇతరుల చేత ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే డయల్ -100 లేదా పోలీస్ వారిని సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ప్రజావాణికి 13 ఫిర్యాదుల అందగా వాటిలో భూ వివాదాలకు సంబంధించి -04 పిర్యాదులు, గొడవలకు సంబంధించి -01 పిర్యాదులు. ప్లాట్స్ కబ్జాకు సంభందించి -02, భార్య, భర్తల మధ్య గొడవకు సంబందించి -01, చిట్టి డబ్బులు ఇవ్వడం లేదనీ-01, సైబర్ క్రైమ్ కు సంబంధించి -01, ఇతర అంశాలకు సంబంధించి -03 పిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు .

## శ్రావణమాస "శివపాద మంజీరనాదం" 2024 కరపత్ర ఆవిష్కరణ

**- కరపత్రం ఆవిష్కరించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్, శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ**



**వేములవాడ, ఆగస్టు 12, (తెలంగాణ కిరణం విలేకరి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం రాజన్న ఆలయ ప్రాంగణంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక మరియూ తమిళనాడు నుండి దాదాపు 150 మంది చిన్నారులచే కూచిపూడి, ఆంధ్రనాట్యం, భరత నాట్యం, పేరణీ శివతాండవం లాంటి నృత్య నీరాజన కార్యక్రమాలు సెప్టెంబర్, 1వ తేదీన శ్రీ లంబోధర కల్చరల్ అకాడమీ వారిచే నిర్వహించనున్నట్టు, పాల్గొనే చిన్నారులు ఈనెల 22వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పాల్గొన్న ప్రతీ చిన్నారులకు సంగీత లహరి, శివనంది అవార్డు, అంతే కాకుండా ప్రతిభ కనబరిచిన చిన్నారికి స్వర్ణ నంది అవార్డు, నాట్యా గురువులకు సంగీత రత్నమాల అవార్డు అందజేయడం జరుగుతుందని డాక్టర్. కళా అశోక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, తాళ్లపల్లి ప్రశాంత్, పసుల శ్రీనివాస్, నంది సాయికుమార్, సగ్గు రాహుల్, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట కేజీబీవీ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియామకం

ఇల్లందకుంట, ఆగస్టు 12 (తెలంగాణ కిరణం విలేఖరి) : ఇల్లందకుంట మండలంలోని, కస్తూరిబా బాలికల విద్యాలయంలో, దిగువ తెలుపబడిన ఔట్సోర్సింగ్ పోస్ట్ కు దరఖాస్తులు కోరబడుచున్నవి. అసిస్టెంట్ కుక్ (1) పోస్ట్. అసిస్టెంట్ కుక్ అర్హతలు ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. స్థానిక మండలానికి చెందిన వారై ఉండాలి. మహిళా అభ్యర్థులై ఉండాలి. జీతం నెలకు 9750/- మాత్రమే. పైన తెలిపిన పోస్టుకు గాను బయోడేటాకు అర్హత సర్టిఫికెట్లు జతచేసి, ఆగస్టు 16, 2024 శుక్రవారం రోజున సాయంత్రం 05:00 గంటల వరకు ఎం ఆర్ సి జమీకుంట నందు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. ఇల్లందకుంట (టేకుర్తి) టి ఎస్ ఎం ఎస్, గర్ల్స్ హాస్టల్ లో, కేర్ టేకర్ -1 పోస్టులకు ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియామకం కొరకై దరఖాస్తులు ఆహ్వానం. కేర్ టేకర్ అర్హతలు ఏదేని డిగ్రీ, బీఈడీ, టిటిసి మరియు కంప్యూటర్ సర్టిఫికేట్, స్థానిక మండలానికి చెందిన వారై ఉండాలి, మహిళా అభ్యర్థులై ఉండాలి, జీతం నెలకు 12500మాత్రమే. వయస్సు : 25-40 సంవత్సరాల ఎస్సీ, ఎస్టీ, బీసీ ల కు 5 సంవత్సరాల సడలింపు. పైన తెలిపిన పోస్టుకు గాను బయోడేటాకు అర్హత సర్టిఫికెట్లు జతచేసి ఆగస్టు 16, 2024 శుక్రవారం రోజున సాయంత్రం 5 గంటల వరకు ఎం ఆర్ సి జమికుంట నందు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు.

## తన తెలివితేటలతో అబ్బురపరుస్తున్న చిన్నారి



హుజురాబాద్, ఆగస్టు 12, (తెలంగాణ కిరణం విలేఖరి) : కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మండలం లోని, పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన పల్లె సతీష్ ప్రియాంక పుత్రిక పల్లె రియాన్షి, హుజురాబాద్ పట్టణంలోని విశ్వప్రగతి పాఠశాలలో నర్సరీ చదువుతుంది. 3 1/2 సంవత్సరాల వయస్సులోనే అబ్బురపరుస్తుంది. తన తెలివితో ఆటలలో పాటలలో గానీ తన వైవిద్యం చూపిస్తుంది. భారతదేశంలో ఉన్న రాష్ట్రాలు మరియు వాటి రాజధానులు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో ప్రతిజ్ఞలు, తెలుగు పద్యాలు గుక్క తిప్పకుండా చెపుతూ హౌరా అనిపిస్తుంది. చిన్నతనం లోనే తన టాలెంట్ చూపిస్తుంది. తన తల్లి వృత్తిరీత్యా టీచర్ కావడం, తనని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ, తనకి ఇంకా విజ్ఞానాన్ని అందిస్తూ, ఉంటే తన కూతురు చెప్పిన వెంటనే నేర్చుకోవడం, నేర్చుకున్న దాన్ని తొందరగా చెప్పడం వలన, తన కూతురు తెలివితో, తల్లిదండ్రులతో పాటు ఆ కుటుంబ సభ్యులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సంతోష పడుతున్నారు.

## ఎస్ఐ శ్రీకాంత్‌ను కలిసిన దానయ్య, కాశపోగు జాన్



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 12, (తెలంగాణ కిరణం) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ సి.హెచ్. శ్రీకాంత్ ను బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య, దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల మండలంలోని గ్రామాలకు సంబంధించిన ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారులకు సమన్యాయం అందించాలని కోరారు.

శాంతిభద్రతలను కాపాడాలని అన్నారు. ఇందుకు ఎస్ఐ శ్రీకాంత్ సానుకూలంగా స్పందిస్తూ భారత రాజ్యాంగం ప్రకారం నాకు ఇచ్చిన బాధ్యతలను సాధ్యమైనంత వరకు పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి సానుకూలంగా ఉండి న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి ఆత్మకూర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి "వార్షికోత్సవం"



**గద్వాల, ఆగస్టు 12 (తెలంగాణ కిరణం):** గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు హమాలీ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ దేవస్థాన 8వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... గద్వాల ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గీతమ్మ నాగులు యాదవ్, శ్రీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్, రంజిత్ కుమార్, నెంబర్ నర్సింహులు కమ్మరిరాము, వడ్డేకృష్ణ మరియు భక్తులు, నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు**
**- నేత్రాలను సేకరించిన ఎల్.వి.పి. వరంగల్ టెక్నీషియన్ నరేందర్**



**వీణవంక, ఆగస్టు 12 (తెలంగాణ కిరణం విలేఖరి) :** కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం నివాసి అయిన అయిత సారంగపాణి (66) సోమవారం రోజున ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు మరియు డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్) నేత్రదానం పై అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో, సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్.వి.పి. టెక్నీషియన్ నరేందర్ సహకారంతో, నేత్ర సేకరణ చేసి, హైదరాబాద్ ఎల్.వి.పి ఐ బ్యాంక్ పంపడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య శోభారాణి, కుమారుడు కోడలు అయిత సాయి శంకర్-స్పందన లకు, కూతురు అల్లుడు నూక స్వాతి-శ్రీధర్ కు, సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, డీలర్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్), కంభంపాటి శివశంకర్ కు, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## బ్యాంకు ఖాతా దారుల సమస్యలు పరిష్కరించాలి



యాదాద్రి భువనగిరి, ఆగస్టు12, (తెలంగాణ కిరణం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని ఆలేరు బస్టాండు సమీపంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్ బి ఐ)ఆలేరు బ్రాంచ్ కార్యాలయం ముందు పార్కింగ్ కోసం స్థలము లేక బ్యాంకు ఖాతాదారులు ఇబ్బంది పడుతూ రోడ్డుపైన బ్యాంకు ముందు పార్కింగ్ చేయడంతో పాదాచార్లకు, హైదరాబాద్, వరంగల్ రహదారి పై రాకపోకల వాహనాలకు చాలా ఇబ్బందికరంగా మారిందని,ఈ సందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ చెప్పారు. పార్కింగ్ లేక వాహనాలు ఎక్కడ పెట్టాలో తెలియడం లేదని రోడ్డుపైన పార్కింగ్ చేస్తే పోలీసులు చలాన్ వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు అధికారులు చొరవ తీసుకొని పార్కింగ్ ఉండేటట్లు చూడాలని, లేకపోతే బ్యాంకును మరో చోటికి పార్కింగ్ స్థలం ఉన్నచోటకు మార్చగలరని కోరారు.అదేవిదంగా బ్యాంకులోని ఖాతా దారులకు నాణ్యమైన సేవలను అందించాలని, సిబ్బందిని పెంచాలని, కౌంటర్ లను పెంచాలని 30వేయిల రూపాయల పైన డబ్బులు కట్టేవారి దగ్గర నుంచి మాత్రమే డబ్బులు బ్యాంకులో జమ చేసుకుంటున్నారని 30వేయిల రూపాయలకంటే తక్కువ డబ్బులు కట్టాలన్నా, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేయాలన్న ఖాతా దారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని, ప్రభుత్వం ఇచ్చే పథకాలు అన్ని బ్యాంకులతో ముడిపడి ఉంటున్నాయని, బ్యాంకులో డబ్బులువేయాలన్నా, తీయాలన్నా బ్యాంకుమీద నమ్మకంతో ఖాతా దారులు ఆర్థిక లావాదేవీలు కొనసాగిస్తున్నారని, దయచేసి పై అధికారులు బ్యాంకు ఖాతా దారుల ఇబ్బంది లను తొలగించాలనికోరారు.

## ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకం ఎగురవేయాలి



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 12, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో ఆలేరు బస్టాండ్ నుండి ఆలేరు రైల్వే గేట్ చౌరస్తా వరకు తీరంగా జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్వామి వివేకానందుని విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుండి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరు తమ ఇళ్లపై జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, బీజేపీ పార్టీ ఓబీసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు భోగ శివకుమార్, బిజెపి పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, ప్రధాన కార్యదర్శి కల్లెం రాజు, ఉపాధ్యక్షులు ఆయిలి సందీప్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జాంగిర్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు పూల హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

## గోలివాడ చంద్రకళకు నల్ల వజ్రం కీర్తి పురస్కార్



(గోదావరిఖని) ఆగస్టు 11 తెలంగాణ కిరణం విలేకరి: సామాజిక సేవలో గత 25 సంవత్సరాలుగా మహిళా అభ్యుదయానికి, పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషికి గుర్తింపుగా తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు సంకె రాజేష్ వారిచే, రామగుండం పోలీస్ కమీషనరేట్ ఏసీపీ ప్రతాప్ , ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, సుంకె రాజు నేత , డాక్టర్ గూడ సాయి చందర్ , తారా ఆర్ట్స్ అకాడమీ అవార్డుల కమిటీ గోలివాడ చంద్రకళ గంగపుత్ర కి నల్ల వజ్రం కీర్తి పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగింది.

# సర్దార్ సర్వాయిపాపన్న సేవ పురస్కారం “నాలో” మరింత బాధ్యతను పెంచింది

**- జక్కే వీరస్వామి గౌడ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సర్వాయి పాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘం)**

జమ్మికుంట, ఆగస్టు 12, (తెలంగాణ కిరణం విలేఖరి) : జై గౌడసేన జాతీయ సంఘము ఆధ్వర్యంలో, హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, మోర్ల ఏడుకొండలు గౌడ్ అధ్యక్షతన, వివిధ రంగాల్లో సేవలు అందించిన గౌడ అనిముత్యాలకు సేవ పురస్కార అవార్డులు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ హాజరై మాట్లాడుతూ, సర్వాయిపాపన్న వారసులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో గౌడులను ఐక్యం చేసి, రాజ్యాధికారమే లక్ష్యంగా కలిసి పనిచేయాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 శాతం లిక్కర్ షాపుల్లో గౌడ్స్ కు రిజర్వేషన్ ఇస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన చేయటం శుభపరిణామని, కానీ గీతా వృత్తి దారుల సొసైటీలకు ఇస్తే ఇంకా బాగుంటుందని, దీని పై పునరాలోచన చేయాలని వీరస్వామి గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి లోపల జనగామ జిల్లాకు పాపన్న పేరు ప్రకటించాలని డిమాండ్ చేశారు. త్వరగా హుసేన్ సాగర్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నెలకొల్పాలన్నారు. సర్వాయిపాపన్న అందించిన స్ఫూర్తితో గౌడులను ఏకం చేసి, బహుజనులను చైతన్యం చేస్తు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోయిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా పోటీ చేసి, సర్వాయిపాపన్న వారసునిగా, బహుజన జాతులకు మార్గదర్శిగా నిలిచినందుకు, జై గౌడసేన జాతీయ సంఘము వ్యవస్థాపకులు మోర్ల ఏడుకొండలు గౌడ్ వారి సంఘము రెండు తెలుగు రాష్ట్రాల నాయకుల చేతుల మీదుగా, సేవ పురస్కారం అందుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవ పురస్కారం రావటం చాలా ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో పలు సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకు వచ్చి, మరింత సేవ కార్యక్రమాలు అందిస్తానని వీరస్వామి గౌడ్ అన్నారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సర్దార్ సర్వాయిపాపన్న సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్, రిటైర్డ్ డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, గౌడ హాస్టల్ అధ్యక్షులు మోతె చక్రవర్తి గౌడ్, వివిధ గౌడ సంఘాల నాయకులు అంబాల నారాయణ గౌడ్, నక్కా కృష్ణాగౌడ్, నోముల సిద్దు గౌడ్, సినీ దర్శకుడు ముక్కెర వినయ్ బాబు గౌడ్, జిబిఎన్ చైర్మన్ చీకటి ప్రభాకర్ గౌడ్, పంజాల శ్రవణ్ గౌడ్, కలర్ సత్తన్న గౌడ్, కప్పల రవిగౌడ్, కూరేళ్ల వేములయ్య గౌడ్, నంగెద్ద రంగారావు గౌడ్, మట్ట వీరబాబు గౌడ్, మోర్ల కామేశ్ గౌడ్, తాళ్లపెల్లి హరికుమార్ గౌడ్, యామ మురళి గౌడ్, పడాల నిరంజన్ గౌడ్, తెలుగు రాష్ట్రాల గౌడ సోదరులు పాల్గొన్నారు.





## మెడిసిన్ చదివే విద్యార్థిని సాయి దీక్ష కు 31వ నెల చెక్ అందజేత

**- చెక్కు ను అందజేసిన సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్**



**(గోదావరిఖని) ఆగస్టు 12 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41 డివిజన్ గాంధీనగర్ కు చెందిన గద్దల సాయి సుదీక్ష హైదరాబాదులో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థినికి గత 31 నెల నుంచి 2000 రూపాయల ప్యాకెట్ మనీ ప్రతినెల మొదటి వారం అందిస్తున్న విషయం తెలిసిందే బుధవారం రోజున సాయి సుదీక్ష ఇంటికి వెళ్లి 2000 రూపాయల చెక్ ను అందజేసినట్లు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ గత 31 నెల నుంచి ఇచ్చిన మాట తప్పకుండా సేవ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో ప్రతి నెల సాయి సుదీక్ష కు చెక్ రూపంలో 2000 రూపాయలు ఇస్తున్నామని ఇప్పటివరకు ప్యాకెట్ మనిగా సాయి సుదీక్షకు 62000 రూపాయలు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ తరఫున ప్యాకెట్ మని అందజేయడం జరిగిందని ఈకార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని మల్లేష్ ఆనందం వ్యక్తం చేశారు నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు గమనించిన నా మిత్రుడు వరంగల్ వాసి కన్నబోయిన రమేష్ యాదవ్ గారు ఆగస్టు నెల తనవంతుగా సాయి సుదీక్ష కు పాకెట్ మనీ 2000 రూపాయలు ఇస్తానని ముందుకు వచ్చారని వారి ప్రాంతం కాకున్న కూడా సహాయం చేయాలని గొప్ప మనసుతో 2000 రూపాయలు అందజేసినందుకు వారి యొక్క దాతృత్వానికి సాయి సుదీక్ష తరుపున మరియు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిజేస్తున్నానని ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు రెండు నెలల క్రితం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన చాంద్ బి అమ్మ ఇల్లు నిర్మాణం కోసం కూడా కన్నెబోయిన రమేష్ యాదవ్ గారు సహాయం అందించారని మడిపెల్లి మల్లేష్ గుర్తు చేశారు

## తాళ్ల పెల్లి సంధ్యకు నల్ల వజ్రం పురస్కార్



(గోదావరిఖని) ఆగస్టు 12 తెలంగాణ కిరణం విలేకరి: స్టార్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎన్టిపిసి మిలీనియం హాలులో శనివారం సాయంత్రం ప్రారంభమైన జాతీయస్థాయి కళోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. సింగరేణి ప్రాంత కళాకారులను వివిధ రంగాలలో 30 ఏళ్లుగా తమ సేవలను అందిస్తూ ఈ ప్రాంతానికి వన్నె ను తీసుకురావడంలో కృషి చేసిన వారిని గుర్తించి నల్ల వజ్రం పేరిట తార ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు సంకే రాజేష్ వారికి అతిధుల చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. ఈ మేరకు కరీంనగర్ కు చెందిన జానపద వృత్తి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు తాళ్ల పెల్లి సంధ్య కు తర హాట్స్ అకాడమీ వారు పలువురు అతిధుల చేతుల మీదుగా నల్ల వజ్రం పురస్కార్ ను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంధ్య వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భక్తులకు ఇబ్బందులు ఉండొద్దు

**- భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బ్రేక్ దర్శనము క్యూ లైన్ ను పర్యవేక్షించిన ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి**



**వేములవాడ, ఆగస్టు 12, (తెలంగాణ కిరణం విలేకరి):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి వారిని ప్రతినిత్యం వేలాదిగా భక్తులు దర్శించుకుంటారు. స్వామివారిని దర్శనంలో భాగంగా, శ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను పరిశీలించారు, ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బ్రేక్ దర్శనం క్యూలైన్లను పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఆలయ రిషిప్షన్ ఏఈఓ రమేష్ బాబు మరియు ప్రోటోకాల్ పర్యవేక్షకులు రాజన్ బాబులకు క్యూ లైన్ లలో భక్తులకు ఎలాటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచనలు చేశారు. వీరి వెంట ఆలయ సిబ్బందితో పాటుగా ఎస్పీఎఫ్ సిబ్బంది కూడా ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమంను విజయవంతంగా 50రోజులు పూర్తి చేసుకున్న.. “అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ”

**- తోట రాజేష్**



వేములవాడ, ఆగస్టు 12, (తెలంగాణ కిరణం విలేకరి): దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 50వ రోజు కూరగాయల యువాన్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు అందించిన మరియు గజ్జల హర్షిత గారి కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శన్వాయ్ మౌర్య, గార్ల, మరియు శాశ్వత దాతలు నగుబోతు రవీందర్ జ్యోతి (భాను ఏజెన్సీస్)వారి సహాయంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 80మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తోట రాజేష్ అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సిందిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కూరగాయల శేఖర్, తోట రాము, తోట రాజేష్, తోట శ్రీకాంత్, బల్లురి అఖిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు,

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతి

**చిత్తూరు** తిరుత్తణి సమీపంలోని కనకమ్మసత్రం పక్కనే ఉన్న రామంచేరి గ్రామ సమీపంలో ట్రక్కు, కారు ఢీకొనడంతో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు వ్యక్తులను తిరువళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చేర్చారు.
చెన్నై-తిరుపతి జాతీయ రహదారిపై తిరువళ్లూరు జిల్లా కనకమ్మసత్రం పక్కనే ఉన్న రామంచేరి గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం 6.30 గంటల సమయంలో చెన్నై నుంచి తిరుత్తణి వైపు వస్తున్న లారీ, ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్నాయి.

ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న చెన్నైకి చెందిన ఏడు మంది ప్రైవేట్ కాలేజీ విద్యార్థుల్లో ఐదు మంది అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు.గాయపడిన ఇద్దరిని తిరువళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న కనకమ్మసత్రం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కారు శిథిలాలలో చిక్కుకున్న వారి మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తిరువళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వణుకుతున్న అలుమూరు ఆసుపత్రికి రోగులు పరుగులు

**కోవూరు** పశ్చిమ గోదావరి పెనుమంట్ర మండలంలోని పలు గ్రామాల్లో జ్వరాలు, జలుబు, దగ్గు తదితర రుగ్మ తలతో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ముఖ్యంగా రక్తఫలకాలు క్షీణించి ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. ఆలమూరు గ్రామంలో ఈ సమస్య మరీ తీవ్రంగా కనిపిస్తోంది. పెద్ద సంఖ్యలో స్థానిక, సమీప పట్టణ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గ్రామం నుంచి వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిన వారిలో 11 మందికి పరీక్షలు చేయగా ఏడుగురికి ప్లేట్ లెట్లు భారీగా క్షీణించినట్లు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. సుమారు నెల రోజుల కిందట కురిసిన వర్షాలకు స్థానిక ఎస్సీ ప్రాంతంలో నీరు నిలిచి మురుగు నీరు జత కలవడంతో పారిశుద్ధ్య సమస్య తలెత్తింది. ఈ సమయంలో ప్రారంభమైన అనారోగ్య సమస్యలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ఇటీవల కురిసిన వర్షాలతో సమస్య మరీ జటిలంగా మారింది. స్థానికంగా వైద్య శాఖ చేసిన పరీక్షల్లో డెంగీ కేసును గుర్తించగా వైద్యం చేయించుకొని కోలుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే జ్వరాల కేసులు పెరగడం, విపరీతమైన నీరసంతో బాదపడుతున్న వారు ఎక్కువగా వె ఉన్నారు. దీంతో భయపడి ప్రైవేటు ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు వెచ్చించి వైద్యం పొంది బయట పడుతున్నారు. స్థానికంగా ఆదివారం ఒక్కరు మృతి చెందడంతో ప్రజల్లో మరింత భయం వ్యక్తమవుతోంది. తొలుత పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం చేసిన పంచాయతీ ఆ తర్వాత పరుగులు పెట్టింది. అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయింది. ఇక్కడి మురుగు సమస్యపై మండల పరిషత్తు సమావేశంలోనూ చర్చకు వచ్చింది. ప్రస్తుతం వైద్య శాఖ అధికారులు ఇంటింటా సర్వేతోపాటు వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.

# తుంగ భద్రమేనా...

కర్నూలు : ఎగువ కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. జలాశయంలోని 19వ గేటు వరద ప్రవాహానికి చైన్ లింకు తెగి కొట్టుకు పోయింది. దీంతో జలాశయంలోని నీరు లక్ష క్యూసెక్కులకుపైగా నదిలోకి వెళ్తుంది. తుంగభద్ర జలాశయం గేటు కొట్టుకుపోవడంతో అసలు తుంగభద్ర జలాశయం ఇతర గేట్ల పరిస్థితి ఎలా ఉంది. గేటు కొట్టుకపోవడానికి నిర్వహణ లోపమా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అని అధికారులు సమీక్షిస్తున్నారు. తుంగభద్ర జలాశయంలోకి ఎగువ కర్ణాటకలో ముందస్తుగా కురుస్తున్న భారీగా వరద నీరు చేరింది. జలాశయం కెపాసిటీ 105 టీఎంసీలు. ఇప్పటికే జలాశయంలో వరద ప్రవాహానికి 105 టీఎంసీల నీరు చేరింది. ఎగువన వర్షాలకు వరద నీరు వస్తుండడంతో 33 గేట్లు ఉన్న తుంగభద్ర జలాశయం 29 గేట్ల ద్వారా నీటిని నదిలోకి డ్యాం అధికారులు విడుదల చేస్తున్నారు. ఇదే సమయంలో గత శనివారం అర్ధరాత్రి గేట్లు ఎత్తుతున్న టైంలో 19వ గేటు వరద ప్రవాహానికి కొట్టుకపోయింది. తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోవడంలో ఎవరి తప్పిదం ఉంది అన్న కోణంలో కూడా విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. నాన్ రైనీ సీజన్‌లో డ్యాం నిర్వహణను సరిగా జరిగిందా లేదా అని ఆరా తీస్తున్నారు. అసలు అప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అధికారులు తీసుకున్నారా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. డ్యాం భద్రత గేట్ల మెయింటెనెన్స్ గ్రీస్ చైన్స్ ఇలాంటివన్నీ కూడా అధికారులు దగ్గరుండి పరిరక్షించాల్సి ఉంది. డ్యాం అధికారులు మాత్రం ఈ ఏడాది కూడా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెబుతున్నారు. చైన్లకు గ్రీసు పూయడం ఇతర నిర్వహణ పనులు చేసినట్లు పేర్కొంటున్నారు. అయితే వర్షాకాలం ముందు డ్యామ్‌ను పరిశీలించి జాతీయ డ్యామ్‌లా బద్రతసంస్థకు అంత సవ్యంగానే ఉన్నట్లు చెప్పిన నివేదికను అధికారులు చూపిస్తున్నారు. డామ్ నిర్వహణ పనులు సవ్యంగా జరిగే ఉంటే డ్యాంలోని 19వ డేటు ఎందుకు కొట్టుకుపోయింది అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏదైనా డ్యాం నిర్మాణం చేపట్టడంలో గేట్లు ప్రధాన భూమిక పోషిస్తాయి. నీటి నిల్వను అడ్డుకునేందుకు నీటిని దిగువకు వదలడానికి డ్యామ్ గేట్లను ఏర్పాటు చేస్తారు. డ్యామ్ నిర్మాణాన్ని డాం కెపాసిటీని బట్టి డ్యామ్ గేట్లను ఏర్పాటు చేస్తారు. అయితే ఇందుకు సంబంధించి ఒక్కొక్క గేటు సుమారు 40 టన్నుల బరువు ఉంటుంది. ఒక్కొక్క గేటు జీవితకాలం 40 నుంచి 45 ఏళ్లు ఉంటుంటుంది. తుంగభద్ర జలాశయంలో మాత్రం డ్యాం నిర్మాణం చేపట్టడం నుంచి ఇప్పటివరకు అవే గేట్లు వాడుతున్నారు ఇప్పటివరకు సుమారుగా అంటే 69 ఏళ్లుగా తుంగభద్ర జలాశయంలో అవే గేట్లను వాడుతున్నారు. ఎక్కడైనా డ్యాంల నిర్మాణం చేపడుతున్నప్పుడు డ్యాం గేటు కొట్టుకుపోయినప్పుడు స్టాప్ లాక్ సిస్టంను అధికారులు ఏర్పాటు చేస్తారు. తుంగభద్ర జలాశయం నిర్మాణం చేపడుతున్న సమయంలో స్టాప్ లాక్ సిస్టం లేకపోవడంతోనే నీటిని అడ్డుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది. దాదాపుగా తుంగభద్ర జలాశయం 69 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టారు. అప్పట్లో స్టాప్ లాక్ సిస్టం లేకుండానే డ్యాం నిర్మాణం చేపట్టారు. కేవలం చైన్ లింకు ద్వారానే గేట్లను ఆపరేట్ చేసే పరిస్థితి ఇక్కడ ఉంది. నాలుగేళ్ల క్రితం కేంద్ర జల సంఘం తుంగభద్ర డ్యామ్ ను పరిశీలించంది స్టాప్ లాక్ గేట్లు ఏర్పాటు లేదా ఏదైనా ప్రత్యామ్నయం చూడాలని సూచించింది. లేకుంటే డ్యామ్‌కే నష్టమని సిడబ్ల్యుసి చెప్పిందని ఎలా ఉండాలో సూచించలేదని ఒక సీనియర్ ఇంజనీర్ పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాత్కాలిక గేట్లను అమర్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే 19వ గేటు దగ్గర పనులను చురుకుగా చేస్తున్నారు. నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో కొంత పనులు ఆలస్యంగా కొనసాగుతున్నాయి. తాత్కాలిక గేటును పెట్టేందుకు హొసాహళ్లిలోని హిందుస్థాన్ ఇంజనీరింగ్ వర్క్స్ సంస్థ ప్రాథమికంగా పనులు ప్రారంభించింది. తాత్కాలిక గేటు ఏర్పాటుకు మరో రెండు మూడు రోజులు సమయం పట్టేలా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిస్థాయి గేట్లు ఏర్పాటు చేయాలంటే డ్యాం లోని 60 టీఎంసీ నీరు బయటకు వెళ్లేంతవరకు ఏర్పాటు చేయలేమని అంటున్నారు.

## నెమలి కూరతో బుక్కైన యూ ట్యూబర్

కరీంనగర్ : సంప్రదాయ వంటకాలపై వీడియోలు చేస్తూ యూట్యూబ్‌లో పెట్టే ఓ వ్యక్తి ఇప్పుడు జైలు పాలయ్యాడు. జాతీయ పక్షి నెమలి కూర పేరుతో వంటకాన్ని వండి యూట్యూబ్‌లో పెట్టడంతో సమస్యల్లో చిక్కుకున్నాడు. దాన్ని చూసిన పలువురు నెటిజన్లు పోలీసులకు, యూట్యూబ్‌కు ఫిర్యాదు చేయడంతో చర్యలు తీసుకున్నారు. ఆయన్ని పోలీసులు అరెస్టు చేస్తే, ఆ వీడియోను యూట్యూబ్ వాళ్లు డిలీట్ చేశారు. సిరిసిల్లకు చెందిన ప్రణయ్‌కుమార్ అనే వ్యక్తి తన ఇంటి వద్దే సంప్రదాయపద్ధతిలో వంటలు చేస్తూ యూట్యూబ్‌లో పెడుతుంటారు. ఆయనకు 277ఐ సబ్‌స్క్రైబర్‌లు ఉన్నారు. ఆయన చేసిన వీడియోలు బాగానే వైరల్ అవుతుంటాయి. కొత్త కొత్త వంటకాలు ట్రై చేయలన్న ఆలోచన ఇప్పుడు ఆయన్ని జైలు పాలు చేసింది. జాతీయ పక్షి నెమలి వంటకం పేరుతో ప్రణయ్ పెట్టిన వీడియో సమస్యలు తెచ్చి పెట్టింది. సంప్రదాయపద్ధతిలో నెమలి కూర ఎలా వండాలో చూడండి ఫ్రెండ్స్ అంటూ శనివారం ఓ వీడియోను ఆయన యూట్యూబ్‌లో పెట్టారు. ట్రెడిషనల్ పీకాక్ కర్రీ రెసిపీ అన్న పేరుతో వీడియోను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాడు ప్రణయ్. దీన్ని గమనించిన జంతు ప్రేమికులు భగ్గుమన్నారు. ప్రణయ్ ఇలా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆయన్ని అరెస్టు చేశారు. యూట్యూబ్ గైడ్‌లైన్స్ ప్రకారం ఇది సరికాదని మరికొందరు యూట్యూబ్‌కు రిపోర్ట్ చేశారు. స్పందించిన యూట్యూబ్ ఆ వీడియోను తొలగించింది. నెమలి కూర పేరుతో వీడియో చేయక ముందే ప్రణయ్ చాలా నిషేధిత జంతువుల కూరలను కూడా వండి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాడు. ఈ నెమలి ఇష్యూ వచ్చిన తర్వాత చూస్తే అలాంటివి చాలా గుర్తించారు నెటిజన్లు. అంతే వాటిని వెంటనే తొలిగించాలని యూట్యూబ్‌కు ఫిర్యాదు చేయడంతో వాటన్నింటినీ యూట్యూబ్ తొలగించింది. అలాంటి వాటిలో అడవి పంది మాంసం వంటకం కూడా ఉంది. వన్యప్రాణులను, జాతీయ పక్షులు, జంతువులను చంపడం నేరం.

ప్రణయ్ మాత్రం వాటిని చంపడమే కాదు.. వాటి మాంసాన్ని ఎలా వండాలో చూపించే వీడియోలను కూడా అప్‌లోడ్ చేయడం ఇప్పుడు వివాదం మరింత ముదురు?తంది. జంతు ప్రేమికులు ఫిర్యాదు మేరకు ప్రణయ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. నెమలి కూర పేరు వండిన వంటకాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపించారు. రిపోర్ట్ వచ్చిన తర్వాత ఆయనపై చర్యలు తీసుకోనున్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

పిఠాపురం పర్యావరణ హితంగా పండుగలు,ఉత్సవాలు జరుపుకుంటేనే మేలు అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన విషయం అందరికీ విదితమే.ఈ నేపథ్యంలోనే పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని ఆయన నివాసంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేసి ముందుగా తాను ఆచరించి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు పవన్ కళ్యాణ్.. నా మట్టి,నా పిఠాపురం అనే నినాదంతో రానున్న వినాయకచవితి పండుగను మట్టితో చేసిన వినాయక విగ్రహంతో జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తూన్నారు.చేబ్రోలులోని తన నివాసంలో మట్టి గోడలు,తాటాకు పందిరితో మండపం ఏర్పాటుచేసి,అందులో మట్టి వినాయక విగ్రహాన్ని ఉంచి పూజ జరిపేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తూన్నారు.ఈ విధంగా ప్రతీఒక్కరూ పర్యావరణ హితంగా పండుగలు,ఉత్సవాలు జరుపుకుంటేనే మేలు అని అంటూన్న పవన్ కళ్యాణ్.,ముందు తాను ఆచరిస్తూ అందరూ ఆచరించాలని చెప్తూన్నారు..

## ఫైర్ వర్క్సులో మంటలు..బాణా సంచా దగ్ధం

పెనుమంట్ర పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలం ఆలమూరు లో లక్ష్మీ ఫైర్ వర్క్స్ లో మంటలు చెలరేగాయి. దీంతో షాప్ లో ఉన్న బాణాసంచా పూర్తిగా దగ్ధమయ్యాయి లక్షల రూపాయల్లో ఆస్తి నష్టం వాటిల్లింది.. దీంతో స్థానికంగా ఉండే ప్రజలు బాణాసంచా పేలుళ్లకు భయభ్రాంతులకు గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తీసుకొచ్చారు.. ఫైర్ జరిగిన ప్రాంతాన్ని నరసాపురం జి శ్రీనివాస్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9:45 ప్రాంతంలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగిందని లోపల ఉన్న బాణాసంచా పూర్తిగా కాలిపోయిందని తెలిపారు.. ఫైర్ ఆక్సిడెంట్ గల కారణాలు పూర్తి విచారణలో తెలుస్తాయని ఫైర్ అండ్ సేఫ్టీ అధికారులు మంటలు అదుపు చేశారని వారు ఇచ్చే నివేదికబట్టి షార్ట్ సర్క్యూట్ లేక మరియే ఇతర కారణాలు అని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## మహిళలపై కామెంట్స్ చేస్తే తాట తీస్తాం

### – వేణుస్వామిపై ఫిర్యాదులు

హైదరాబాద్ : హిళలను కించ పరిచి అదే కామెడీ, డార్క్ కామెడీ అంటూ కంటెంట్ క్రియేట్ చేసే వారికి, ఇన్ ఫ్లూయన్సర్లకు తెలంగాణ మహిళా కమిషన్ స్పష్టమైన సూచనలతో హెచ్చరికలు జారీ చేసింది. ప్రాథమిక హక్కుల్లో వాక్ స్వాతంత్ర్యం ఉంది కానీ.. దానికి కొన్ని పరిమితుల్ని రాజ్యంగంలో పెట్టిందని తెలంగాణ మహిళా కమిషన్ స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో చాలా మంది కంటెంట్ క్రియేటర్లు హద్దులు దాటిపోతున్నారని గుర్తు చేసింది. తండ్రీ, బిడ్డల విషయంలో ఇటీవల కొంత మంది చేసిన తరహా వీడియోలు ఏ మాత్రం క్షమించేవి కావని అందుకే.. . కంటెంట్ క్రియేటర్లకు.. ఇన్ ఫ్లూయన్సర్లకు.. నిబంధనలు జారీ చేస్తున్నామని తెలిపారు. పబ్లిక్ ఆర్డర్, కనీస హుందాతనం, నైతికత అనేవి మొదటగా కంటెంట్ క్రియేటర్లు, ఇన్ ఫ్లూయన్సర్లుగా మొదటగా చూసుకోవాల్సిన అంశం. ముఖ్యంగా మహిళాలకు సంబంధించిన ఎలాంటి చట్టాలను ఉల్లంఘించేలా కంటెంట్ ఉండకూడదు. ఒక వేళ అలా ఉంటే మహిళా కమిషన్‌కు చర్యలు తీసుకునే అధికారం ఉంటుంది.

ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని దృష్టిలో ఉంచుకోవాలని.. వాక్ స్వాతంత్ర్యం ఉన్నా.. దానికి ఉన్న పరిమితుల్ని గుర్తించాలన్నారు. ఏ మాధ్యమంలో కంటెంట్ క్రియేట్ చేసినా అది చట్టాలకు అనుగుణంగానే ఉండాలన్నారు. హింసను ప్రేరేపించేలా ఉంటే ఊరుకునే ప్రసక్తే ఉండదని మహిళా కమిషన్ స్పష్టం చేసింది. తప్పుడు ప్రచారాలు చేయడం.. ఫేస్ న్యూస్ స్ప్రెడ్ చేయడాన్ని అత్యంత తీవ్రంగా మహిళా కమిషన్ తీసుకుంటుంది.మహిళలపై లైంగిక దాడులకు ప్రేరేపించేలా ఉంటే .. వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని .. ఇన్ఫ్లూయన్సర్లు..సరైన కారణం కోసం మాత్రం ఇన్ ఫ్లూయన్స్ చేయాలి కానీ.. ఇతరలను కించ పర్చడానికి కాదని స్పష్టం చేశారు. కామెడీ, డార్క్ కామెడీ ఏదైనా ఇతరులను కించ పరిచేలా ఉండకూడదన్నారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ఈ ఉత్తర్వులు చేశారు. సోషల్ మీడియాలో మహిళ జర్నలిస్టుల పై వస్తున్న ట్రోలింగ్స్ , వేణు స్వామీ వ్యవహారం పై మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ళ శారదను కలిసి పిర్యాదు చేశారు మహిళా జర్నలిస్టులు. ముఖ్యంగా సెలబ్రీటీల జాతకాలు చెబుతూ.. రచ్చ చేస్తున్న వేణు స్వామీ వ్యవహారం పై మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ళ శారదను కలిసి పిర్యాదు చేశారు. ఈ కారణంగా ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

## దుమ్ము రేపుతున్న కంగువా ట్రైలర్

హైదరాబాద్ : స్టార్ హీరో సూర్య శివ కుమార్ కథానాయకుడిగా స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంస్థలపై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న సినిమా 'కంగువ'. ఈ రోజు ట్రైలర్ విడుదల చేశారు. మాటల్లేవ్, మాట్లాడుకోవడాలు లేవ్... జస్ట్ విజువల్ ఫీస్ట్ అన్నట్టు ఉంది ట్రైలర్. సూర్య హీరోగా 'బాహుబలి' రేంజ్ సినిమా... ఆ యాక్షన్, విజువల్స్, మ్యూజిక్ అదుర్స్ అంతే! 'కంగువ' ట్రైలర్ 2.36 నిమిషాలు ఉంది. అందులో కథ ఏమిటి? క్యారెక్టర్లు ఏమిటి? అనేది రివీల్ చేశారు. అవి పక్కన పెడితే... ఆ విజువల్స్, యాక్షన్, కాస్ట్యూమ్ వర్క్, మ్యూజిక్... ప్రతిదీ అదుర్స్ అనేలా ఉంది.

ముఖ్యంగా 'బాహుబలి' రేంజ్ సినిమా అనే వైబ్ కలిగించింది. 'మనం నివసించే ఈ దీవిలో ఎన్నో రహస్యాలు ఉన్నాయి. వాటన్నిటి కంటే మనది అంతు చిక్కని రహస్యం' అని మహిళ చెప్పే మాటలతో 'కంగువ' ట్రైలర్ మొదలు అయ్యింది. లావా ప్రవహించే నదులు, భారీ బోటులు, చేతులు నరికి సముద్రంలో పడేసే క్రూరమైన మనుషులు మధ్య తన తెగను కాపాడుకోవడానికి కథానాయకుడు ఏం చేశాడు? అనే కథతో సినిమా తెరకెక్కించినట్టు అర్థం అవుతోంది. యాక్షన్ సన్నివేశాల్లో సూర్య అదరగొట్టారు. బాబీ డియోల్ తన గెటప్, నటనతో చాలా భయపెట్టారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం గురించి ఎంత చెప్పినా తక్కువే. విజయదశమి కానుకగా 'కంగువ'ను థియేటర్లలోకి తీసుకు వస్తున్నట్టు కొన్ని రోజుల క్రితం వెల్లడించారు. అక్టోబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా సినిమాను విడుదల చేస్తున్నారు.

## తిరుమలలో చిరుత సంచారం

### – టూవీలర్స్‌పై ఆంక్షలు

తిరుమల : శ్రీవారి భక్తులను చిరుతల భయం వెంటాడుతోంది.. ఒక చిరుత చిక్కిందని ఊపిరి పీల్చుకునే లోపు... మరో చిరుత కనిపించిందన్న వార్త భక్తులకు వెన్నులో వణుకు పుట్టిస్తోంది. తాజాగా తిరుమల దారిలో చిరుత సంచరిస్తుందన్న వార్త మరోసారి గుబులు పుట్టిస్తోంది. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో మొదటి ఘాట్ రోడ్డులోని 55, 56 మలుపు సమీపంలో ఒక చిరుత రోడ్డు దాటి అడవిలోకి వెళ్లినట్టు భక్తులు గుర్తించి టీటీడీ భద్రతా సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన అధికారులు అటవీ శాఖ అధికారులతో మాట్లాడారు. భక్తుల భద్రత దృష్ట్యా ద్విచక్ర వాహనాల రాకపోకలపై అధికారులు కొన్ని భద్రతా పరమైన చర్యలు తీసుకున్నారు.సెప్టెంబర్ 24 వరకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు మాత్రమే రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహణాలపై వెళ్లే భక్తులను అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఈ రోజు నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని అధికారులు ప్రకటించారు. అటవీ శాఖ డిప్యూటీ కన్జర్వేటివ్ అధికారి, టీటీడీ చెబుతున్నదాని ప్రకారం ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో వన్యప్రాణులు ఎక్కువగా సంతానోత్పత్తిని ప్రారంభిస్తాయని తెలిపారు. దీంతో మొదట ఘాట్ రోడ్డులో క్రూర మృగాలు నిత్యం రోడ్డు దాటుతుంటాయని అధికారులు పేర్కొన్నారు. అందుకే భక్తులతోపాటు వన్యప్రాణుల సంరక్షణ దృష్ట్యా మానవ జంతు సంఘర్షణను నివారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు వివరించారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఈ రకమైన భద్రతా చర్యలు తీసుకుంటామని అప్పటి వరకు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య ద్విచక్ర వాహనాలను రోడ్డుపై అనుమతించబడవని చెప్పారు. భక్తులు ఈ మార్పును గుర్తించి టీటీడీకి సహకరించాలని అధికారులు కోరుతున్నారు. గతేడాది ఇదే సమయంలో అటవీ అధికారులు శ్రీవారి మెట్ల మార్గంలో ఆరు చిరుతలను బోనులో బంధించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లోనే ఈ ఆరు చిరుతలను ఫారెస్ట్ సిబ్బంది పట్టుకోవడం గమనార్హం. గతేడాది ఆగస్టు 11వ తేదీన లక్షిత అనే ఆరేళ్ల బాలికపై చిరుత దాడి చేసి చంపేయడం కలకలం సృష్టించింది. రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మీనరసింహస్వామి గుడి వద్ద నడిచి వెళ్తున్న బాలికను తల్లిదండ్రులు చూస్తుండగానే చిరుత అడవిలోకి లాక్కెళ్లింది. ఉదయాన్నే ఆలయానికి సమీపంలో సగం తినేసిన బాలిక మృతదేహాన్ని ఫారెస్ట్ సిబ్బంది గుర్తించారు. అప్పట్నుంచి చిరుతను బంధించేందుకు భద్రతా చర్యలు ముమ్మరం చేసిన అధికారులు ఏకంగా ఆరు చిరుతలను బోనుల బంధించడం విశేషం. సరిగ్గా ఈసారి కూడా ఆగస్టులో మరోసారి చిరుత సంచారంపై వార్తలు రావడంతో అధికారులు ద్విచక్ర వాహనాల రాకపోకలపై రెండు నెలలపాటు నిషేధం విధించారు. తిరుమలలోని నారాయణగిరి శ్రీవారి పాదాల చెంత ఆగస్టు 16న ఛత్రస్థాపనోత్సవం నిర్వహించనున్నారు. అర్చకులు శ్రీవారి పాదాలకు తిరుమంజనం నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపడతారు. శ్రీ వేంకటేశ్వరస్వామి వారు తిరుమల ఏడుకొండల్లోనే అత్యంత ఎత్తయిన నారాయణగిరిపై కలియుగంలో మొదటగా కాలు మోపినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం శ్రావణ శుద్ధ ద్వాదశినాడు ఛత్రస్థాపనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## పిల్లల మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి

### – హాట్ స్పాట్స్ వద్ద కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయాలి



సిద్దిపేట షీటీమ్ భరోసా సెంటర్ స్నేహిత సిబ్బందికి కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. షీ టీమ్, భరోసా, స్నేహిత, సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. గుర్తించిన ఈవిటీజింగ్ తదితర కార్యక్రమాలు జరిగే గుర్తించిన హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీ టీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీ టీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్ సిబ్బంది, మహిళ స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ముందు మహిళలు అందోళన

సూర్యాపేట తుంగతుర్తి ఎమ్మార్వో కార్యాలయంలో ఖాళీ బిందెలతో మహిళలు నిరసనకు దిగారు. తాగునీటి సమస్య తీర్చాలంటూ ఎమ్మార్వో ముందు ఖాళీ బిందెలు పట్టుకుని ఆందోళన చేసారు. తహశీల్దార్ కాటమయ్యకు వినతిపత్రం అందజేసారు. గత నాలుగు నెలలుగా నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నామంటూ కాలనీ ప్రజలు వాపోయారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని 4వ వార్డులో నీళ్లు రాకపోవడంతో మహిళలు నిరసనకు దిగారు.

## ఈ నెల 15న శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రంలో ఎస్ఎస్ఎల్వి డి3 ప్రయోగం

### – షార్లో కొనసాగుతున్న ఏర్పాట్లు

తిరుపతి ఇస్రో రూపొందించిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ఎస్ఎస్ఎల్వి డి3 ప్రయోగం ఈ నెల 15 న జరగనుంది. భూమికి తక్కువ దూరపు ఎత్తులో 475 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్లో ఇఓఎస్ 08 ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టనున్నారు. మొదటి ప్రయోగ వేదిక నుంచి ఉదయం 9.17 గంటలకు ఎస్ఎస్ఎల్వి 3వ డెవలప్మెంట్ రాకెట్ను ప్రయోగం జరగనుంది. పి సి ఎల్ వి సిరీస్లో చివరి ప్రయోగాత్మక రాకెట్. మూడు అత్యంత విలువైన ఉపకరణాలు ఎలక్ట్రో ఆర్టికల్ఇన్ఫ్రారెడ్ పేలోడ్ (ఇఓఐఆర్), గ్లోబల్ నేవిగేషన్ శాటిలైట్ సిస్టం రిఫ్లెక్టోమెట్రి పేలోడ్ (జిఎన్ఎస్ఎస్ఆర్), ఎస్ఐసియువిడోసి మీటర్ నింగిలోకి తీసుకువెళ్లనుంది ఎస్ఎస్ఎల్వి డి3. ఉపగ్రహం ద్వారా వాతావరణం విపత్తులు, పర్యావరణం, అగ్ని పర్వతాలపై పర్యవేక్షణ అధికారులు చేయనున్నారు. గతంలో రెండుమార్లు ఎస్ఎస్ ఎల్వి ప్రయోగాలు ఒకటి విఫలం కాగా గత ఏడాది ఫిబ్రవరి 10న జరిగిన రెండవ ప్రయోగం విజయ వంతం అయింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ, సతీష్ థావన్ అంతరిక్ష కేంద్రం కలిసి నిర్వహిస్తున్న అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా రాకెట్ ప్రయోగంపై సర్వ త్రా ఆసక్తి నెలకొంది.

## మంగళవారం షార్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకరోజు పర్యటన

తిరుపతి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం నాడు షార్ కేంద్రలో పర్యటించనున్నారు. రేణిగుంట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో ఉదయం 9 గంటలకు షార్ సెంటర్ కు చేరుకుంటారు. నక్షత్ర గెస్ట్ హౌస్ లో బస అనంతరం కురుప్ ఆడిటోరియం లో జరిగే స్పేస్ డే కార్యక్రమం కు హాజరు అవుతారు. షార్ లోని రాకెట్ ప్రయోగ వేదిక ను సందర్శిస్తారు.

## పైకప్పు కూలి గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స చేయించాలి

### నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి

నంద్యాల నంద్యాల పట్టణంలోని సంజీవ నగర్ శాంతినికేతన్ సంకల్ప స్కూల్ నందు సోమవారం స్కూల్ పైకప్పు కూలిపడి 7 వ తరగతి 15 మంది విద్యార్థులకు గాయాలు కావడం బాధాకరమని తక్షణమే గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి కోరారు. గాయపడిన విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల ఆందోళనను స్కూల్ యాజమాన్యం గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె కోరారు.నంద్యాల జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ఇలా జరగడం ఎంతో బాధాకరమని, గాయపడిన విద్యార్థులందరికి అండగా ఉంటామని వారి తల్లితండ్రులకు ఎంపీ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు.

## త్వరలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ



అమరావతి ఆంధ్ర ప్రదేశ్ లో త్వరలోనే పోలీస్ శాఖలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపడతామని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. రాయలసీమ జిల్లాల ఎస్పీలతో డీజీపీ సమీక్ష నిర్వహించారు. 'రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. గంజాయి సాగు నుంచి గిరిజనులను దూరం చేసేందుకు కృషి చేస్తాం. గంజాయి లేని రాష్ట్రంగా మారుస్తాం'అని ఆయన పేర్కొన్నారు.

# కంటింజెంట్ కార్మికుల సమ్మె

**కాకినాడ** ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలుగా, సానిటేషన్ కార్మికులుగా, సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న కంటింజెంట్ కార్మికులకు బతాయిపడిన ఆరు నెలలు వేతనాలు తక్షణం చెల్లించాలని కోరుతూ సిఐటియూ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ షాన్ మోహన్ కి వినతిపత్రం అందించగా త్వరలో చెల్లిస్తామని తెలియజేశారన్నారు. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే కంటింజెంట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, పీఎఫ్, ఈ.ఎస్.ఐ అమలు చేయాలని, నాలుగో తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలని, రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చే 6,,000 వేతనం నెలల తరబడి బకాయిలు పెడితే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ప్రభుత్వం మారింది కాబట్టి మీరు మనేయండని తుని స్థానిక అధికారపార్టీ పెద్దలు చిరుద్యోగులపై వేధింపులకు పాల్పడడం మానుకోవాలని హితవుపలికారు. పేదరిక నిర్మూలన కోసం గంటల తరబడి ఉపన్యాసం ఇచ్చే అధికారపార్టీ నాయకులకు 6వేలతో నెలరోజులు బ్రతికి చూపించాలని సవాలు విసిరారు. ఎం.ఎల్.ఏ జీతం 2 లక్షలు, మంత్రి, ఎంపీ జీతాలు 4 లక్షలు తీసుకుంటూ 6వేలు వేతనాలు కూడా చెల్లించలేకపోవడం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. తక్షణం కంటింజెంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పని బంద్ చేసి సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ కన్వీనర్ టి.రాజా, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకట రమణ, సుభాషిణి, కాపార రత్నం, కనకాల దుర్గా, శ్రీ నూక రత్నం, జి.అమ్మాజీ, కే.భాగ్యవతి, శ్రీదేవి, కే. రత్నం తదితరులు పాల్గొన్నారు

# గంజాయి నిర్మూలనపై అవగాహన

**నల్గొండ** నల్గొండ పట్టణం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలన పట్ల అవగాహన కల్పించారు.. నాగార్జున డిగ్రీ కళాశాల నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి విద్యార్థులు మారకద్రవ్యాలకు గంజాయికి మద్యానికి కి దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి తీసుకుంటున్నట్లు తెలిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని, ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ సంతోష్ తెలియజేశారు

## ప్రసాదంపాడు లో ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ

- సిసి రోడ్డు, డ్రైనేజీ లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు...
- ప్రసాదంపాడు లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన యార్లగడ్డ

**గన్నవరం** ప్రసాదం పాడులో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పలు కార్యక్రమాల్లో పాల్గోన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 లక్షల నిధులతో ప్రసాదంపాడు లోని యాదవుల బజారు సిసి రోడ్డు డ్రైనేజీ పనులు శంకుస్థాపన చేయడం జరిగింది. గడిచిన ఎన్నికలలో విజయవాడ రూరల్ మండలంలో 20 వేల మెజార్టీ ఇచ్చిన ఈ రూరల్ మండల గ్రామాలను ప్రత్యేకంగా చూస్తాను. గతంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్గా నేను ఉన్న సమయంలో ఎంత అభివృద్ధి చెందిందో, గన్నవరం నియోజకవర్గంలో కూడా నాదైనా శైలి లో ఒక పేజీ మార్కు సృష్టిస్తా. మల్లవల్లి ఇండస్ట్రీస్ ఏరియాను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాను. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ముందుకు తీసుకు వెళతానని అన్నారు.

## చిన్నపాటి వర్షానికే బురదమయమైన నర్సాపూర్ (మం)జీవ్ పోచమ్మ తండా మట్టి రోడ్డు

**మెదక్** నర్సాపూర్ మండలం పోచమ్మ తంగా మట్టిరోడ్డు చిన్న వానకే బురదమయింది. అడుగుకో గుంత ఏర్పడటంతో స్కూల్ కి వెళ్లేందుకు విద్యార్థులు పాట్లు పడుతున్నారు. బురదలో నుంచే నడుచుకుంటూ స్కూల్ కి వెళ్తున్నారు. తండాకు రోడ్డు వేయించాలని విద్యార్థులు కోరుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని తండా వాసులు అంటున్నారు.

# నెగ్గిన అవిశ్వాసం

**నకిరెకల్** నల్గొండ జిల్లా నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ పై పెట్టిన అవిశ్వాసం నెగ్గినట్లుగా నల్గొండ ఆర్డీవో రవికుమార్ ప్రకటించారు.16 మంది సభ్యులు అవిశ్వాసానికి మద్దతు తెలిపారని వ్యతిరేకంగా ఎవరు చెప్పలేదని అవిశ్వాసం నెగ్గిన విషయాన్ని కలెక్టర్ కు తెలియజేస్తామని ఆర్డిఓ తెలిపారు.

## బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో
# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- మరోకరికి తీవ్ర గాయాలు



**హైదరాబాద్** చంద్రయాణాగుట్ట నుండి బండ్లగూడ వెళ్లే దారిలో షాదన్ హోటల్ సమీపంలో అతి వేగంతో డివైడర్ ను ద్విచక్ర వాహనదారులు ఢీకొట్టారు. బైక్ పై ముగ్గురు వ్యక్తులో ఇద్దరు మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్ తరలించారు. బండ్లగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

## వికారాబాద్ జిల్లా కేంద్రంలో
# వ్యాపార సంస్థలు బంద్

**వికారాబాద్** వికారాబాద్ జిల్ఆ కేంద్రంలో సోమవారం నాడు వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసనగా హిందూ సంఘాలు బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా వ్యాపారులు స్వచ్చంధంగా బంద్ పాటించారు. బంద్ మద్దతుగా వికారాబాద్ ప్రధాన వీదుల్లో హిందూ సంఘాల భారీ ర్యాలీ నిర్వహించారు. బంద్ కు మద్దతుగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు సెలవు ప్రకటించారు. పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు.

## నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని సందర్శించిన మంత్రులు

**ఖమ్మం** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలోని బౌద్ధ స్తూపాన్ని డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. బౌద్ధ స్తూపం వద్ద పర్యాటక అధికారుల తో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు.బౌద్ధ స్తూపం ను పర్యాటకులకు అందించేందుకు ఏం చేద్దాం. ఎందుకు ఇంత కాలం నిర్లక్ష్యం చేశారు. ముఖ్యమైన బౌద్ధ స్థూపం కి పూర్వ వైభవం తీసుకుని రావాలి.

8 ఎకరాలు ను అభివృద్ధి చేయాలి. స్థూపం కి లైటింగ్, నీటి లభ్యత, బోటింగ్ ఏర్పాటు కి సమగ్ర ప్రణాళిక లు తయారు చేయాలి. బౌద్ధ స్థలాలు తక్కువ ఉన్నాయి. తెలంగాణ లో మూడు స్థలాలో పాలేరు కీలకమైనదని అన్నారు. సిబ్బంది కొరత, బడ్జెట్ లేదు అని అధికారుల వెల్లడించారు.మంత్రి పోంగులేటి శ్రీ నివాసరెడ్డి మాట్లాడుతూ దేశంలో నే మన బౌద్ధ స్థూపం కి ప్రాధాన్యత. కాంగ్రెస్ హయాంలో నే అభివృద్ధి జరిగింది. అండర్ గ్రౌండ్ లో ఇంకా స్థూపాలున్నాయి. టూరిజం లో బెస్ట్ ప్లేస్ కింద గుర్తించాలి. నేలకొండపల్లి లో భక్తరామదాసు స్థానికులు...అయన నివసించిన ఇళ్ళు ని మ్యూజియం గా ఏర్పాటు చేయాలని అన్నారు. పాలేరు నియోజకవర్గం లో రిజర్వాయర్ ...కాంగ్రెస్ హాయాంలొనే అభివృద్ధి జరిగిందనిఅన్నారు.

# నెలరోజుల్లో కృష్ణమ్మ హారతి పున:ప్రారంభం

- దేవాదాయశాఖ
మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**అమరావతి** గోదావరి-కృష్ణా సంగమ ప్రాంతమైన పవిత్ర సంఘమం(ఇబ్రహీంపట్నం) ఫెర్రీ వద్ద నెలరోజుల్లోగా కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని పున:ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.ఈమేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో కృష్ణమ్మ హారతి కార్యక్రమం పున:ప్రారంభానికి సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం(జిఓఎం)సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గతంలో సియం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతిని ఒక పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంగా నిత్యం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.అయితే గత ఐదేళ్ళ కాలంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మరలా కృష్ణమ్మహారతిని నెల రోజుల్లోగా పున:ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కావున కృష్ణమ్మ హారతి నిర్వహహణకు గాను పవిత్ర సంఘమం-ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద అవసరమైన కనీస మౌలిక సదుపాయాలైన రహదార్లు,విద్యుత్,బస్సు రవాణా,పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించేందుకు సంబంధిత శాఖల అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ముఖ్యంగా ఎన్టిఆర్ జిల్లా యంత్రాంగం, జలవనరులు, సిఆర్డిఏ, దేవాదాయశాఖ, దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం,పోలీస్, ట్రాన్సుకో,మున్సిపల్ తదితర శాఖల అధికారులు వారి స్థాయిలో సమన్వయ సమావేశం నిర్వహించుకుని తగు చర్యలు చేపట్టాలన్ని మంత్రి ఆదేశించారు. రానున్న రోజుల్లో పవిత్ర సంఘం వద్ద కేవలం కృష్ణమ్మ హారతికే పరిమితం కాకుండా ఆప్రాంతాన్ని ఒక పవిత్ర ఆధ్యాత్మిక మరియు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆదిశగా తగిన చర్యలు తీసుకోనున్నట్టు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలి సమావేశం జరిగిందని అధికారుల స్థాయిలోను,జిల్లా యంత్రాంగం స్థాయిలోను సంబంధింత శాఖల అధికారులతో మరిన్ని సమావేశాలు నిర్వహించి త్వరిత గతిన కృష్ణమ్మ హారతిని పున:ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాజమహేంద్రవరంలో గోదావరి హారతి ప్రస్తుతం కొనసాగుతోందని దానిని మరింత పటిష్టవంతంగా నిర్వహించేందుకు కూడా త్వరలో చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఈసమావేశంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు,గృహ నిర్మాణ శాఖామంత్రి కె.పార్ధసారధి మాట్లాడుతూ కృష్ణమ్మ హారతి అనేది ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని దానిని నెలరోజుల్లోగా పున:ప్రారంభించేందుకు చర్యలు తీసుకోడం జరుగుతుందని తెలిపారు. అక్కడ టిటిడి లేదా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఒక దేవాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆప్రాంతాన్ని రాష్ట్రానికే ఒక ప్రముఖ పర్యాటక,ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని సూచించారు.అక్కడకు వచ్చే పర్యాటకులు,భక్తులు తదితరులకు తగిన భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని ఆదిశగా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని పునరుద్దరించడంతో పాటు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక ఫ్యాకేజి టూర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పార్ధసారధి సూచించారు. దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ 2016 నుండి పవిత్ర సంఘమం వద్ద కృష్ణమ్మ హారతి నిర్వహించబడేదని కొవిడ్ అనంతరం నిర్వహించలేదని చెప్పారు.దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రతి రోజు నిత్య జలహారతిని దేవస్థానం నిర్వహిస్తోందని తెలిపారు.మరలా కృష్ణమ్మ హారతి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించినందును అందుకు సంబంధించిన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉందని కావున సంబంధిత శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లపై త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఎన్టిఆర్ జిల్లా కలక్టర్ సృజన మాట్లాడుతూ ఇప్పటికే పవిత్ర సంఘమం,ఇబ్రహీం పట్నం ఫెర్రీవద్ద జంగిల్ క్లియరెన్సు పనులను చేపట్టడం జరిగిందని చెప్పారు.విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఇఓ రామారావు మట్లాడుతూ కృష్ణమ్మ హారతి నిర్వహణకు 6పంట్లు,10 సెట్ల హారతులు అవసరం ఉందని చెప్పారు.అదే విధంగా మంచి సౌండ్ సిస్టమ్ తోపాటు 13 మంది అర్చకులు వారికి సహయకులుగా మరో 20 మంది సిబ్బంది అవసరం ఉందని అన్నారు.ఇంకా పోలీస్,సిఆర్డిఏ,ట్రాన్సుకో,ఐఅండ్ పిఆర్,అగ్నిమాపక,మున్సిపల్,పర్యాటక తదితర విభాగాల తరపున చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులు వివరించారు.ఇంకా ఈసమావేశంలో డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్ మురళి, విజయవాడ పశ్చిమ డిసిపి టి.హరికృష్ణ,ఇంకా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేని క్రీడా అకాడమీలు రద్దు

**విజయవాడ** శాప్ అధికారులతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీక్షా సమావేశం ముగిసింది. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దీని కోసం తీసుకోవాల్సి చర్యలపై సీఎం చంద్రబాబుతో జరిగే సమావేశంలో చర్చించాం. క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ స్థాయిలో క్రీడల నిర్వహణ, ప్రోత్సాహం పై సీఎంతో చర్చిస్తాం. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుతావంలో క్రీడల నిర్వహణ పేరిట చేసిన అవినీతి అక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళతాం. గత ప్రభుతావంలో 120 కోట్లను ఆడుదాం ఆంధ్ర కోసమంటూ 40 రోజుల్లోనే ఖర్చుపెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. గత ప్రభుత్వం లో జరిగిన అవినీతి అక్రమాలపై ఆధారాలను సేకరిస్తున్నాం ,దీనిపై చర్చించామని అన్నారు. శాప్ లో గత ప్రభుత్వంలో జరిగిన సర్టిఫికెట్ల కుంభకోణం పై అధికారులతో చర్చించాం. సీఎంతో చర్చించి కమిటీ వేసి శాప్ లో జరిగిన దొంగ సర్టిఫికెట్ల కుంభకోణంపై తేల్చుతాం. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కి కేంద్రం నుంచి సహాయం తీసుకుంటాం. వచ్చే ఐదేళ్లలో కేంద్రం నుంచి సహాయం తీసుకునే అంశపై సీఎంతో చర్చిస్తాం. క్రీడల స్టేడియంలు, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై చర్చించాం. గతంలో చంద్రబాబు హయాంలోనే గోపిచంద్ లాంటి క్రీడాకారులు పోత్సహించారు. నిబంధనల ప్రకారం కార్పోరేట్ ,ప్రభుత్వ పాఠశాలల్లో తప్పకుండా క్రీడలకు గ్రౌండ్స్ ఉండాలి. ఆటల కోసం గ్రౌండ్స్ లేని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకూ త్వరలో నోటీసులు ఇస్తాం.- పీఈటీ లు లేని పక్షంలో ప్రైవేటు పాఠశాల లైసెన్సును రద్దు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో పోటీలు పేరు చెప్పి ఆంధ్రాను అభాసుపాలు చేసింది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు మేం చేయం. విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియం లో క్రీడల కంటే రాజకీయ కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మున్సిపల్ స్టేడియం ను విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ నిర్వహిస్తోంది. అనుమతి లేని క్రీడా అకాడమీల అనుమతులు రద్దు చేస్తాం. గత ప్రభుత్వంలో శాప్ లో అవకతవకలు చాలా జరిగాయి. క్రీడాకారులకు ప్రోత్సాహకాలు , ఉద్యోగాలకు సంబంధించి పలు అక్రమాలు జరిగాయి. అవినీతి అక్రమాలపై విచారణ జరుపుతాం. పే అండ్ ప్లే జీవో వల్ల ఇబ్బందులు ఉంటే చర్చించి రద్దు కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రోగి మృతి..బంధువుల ఆందోళన

**గుంతకల్లు** అనంతపురం జిల్లా, గుంతకల్లు పట్టణం లో ప్రాథమిక చికిత్స నిర్వహించిన ప్రైవేట్ హాస్పిటల్ ముందు మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు. అనంతపురం జిల్లా, గుంతకల్లు పట్టణంలో నివాసము ఉంటున్న అరవింద్ (24) పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో కిడ్నీ వ్యాధి కోసం ప్రాథమిక చికిత్స చేయించుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 7వ తేదీన ప్రాథమిక చికిత్సలు అనంతరం మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి బంధువులు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆదివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ అరవింద్ మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు గుంతకల్లు వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని ఆరోపిస్తూ,స్థానికులతో కలిసి స్థానిక ప్రైవేట్ క్లినిక్ వద్ద ఆందోళనకు దిగారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

**నెల్లూరు** ఉమ్మడి నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం చింతవరం గ్రామంలో లారీ ఢీకొనడంతో చిన్నారి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. లారీ చక్రాల కింద పడడంతో సుప్రభా బెహన(2) అనే చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. విజయవాడ నుండి చిల్లకూరు తీర ప్రాంతంలో ఉన్న ఓ పరిశ్రమకు వెళుతున్న లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పో యింది. చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. చిన్నారి తల్లిదండ్రులు ఒడిస్సా రాష్ట్రం నుండి ఉపాధి నిమిత్తం వచ్చి చింతవరంలో నివాసం ఉంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# వైకాపా నేతలే భూకబ్జాలకు పాల్పడ్డారు

మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిష్కార వేదిక కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణి పాల్గోన్నారు. మంత్రి మాట్లాడుతూ అధికారులు ముఖ్యమంత్రికి స్పీడ్ కు తగ్గట్టుగా పనిచేయాలి. ఆదివాసీ దినోత్సవం నాడు దాదాపు 2 వేల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూమి కొనుగోలు విషయంలో మోసపోయిన వారి వినతులు ఎక్కువగా ఉన్నాయి. గతంలో వైసీపీ నాయకులే భూ కబ్జా లకు పాల్పడ్డారు. ఏనుగుల సమస్య పై స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పవన్ కళ్యాణ్ కు వివరించడం జరిగింది. గతంలో ఆపరేషన్ గజ మాదిరిగా ఏనుగుల తరలింపు కు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కుటుంబ తగాదాలు, చిన్న తరహా సమస్యలు కుటుంబ సభ్యులే పరిష్కరించుకోవాలని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**తిరుమల** తిరుమల శ్రీ వేంకటేశ్వరుడిని తెలంగాణ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు దర్శించుకున్నారు. ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.

# ఆ గ్రామంలో ఇద్దరు మృతి

**ఆసిఫాబాద్** కౌటాల మండలంలోని గుండాయిపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పదో తరగతి విద్యార్థిని పూజ జ్వరంతో శనివారం సాయంత్రం మృతిచెందగా ఆమె మృతదేహం ఇంటికి చేరేలోపే గ్రామంలో మరో దుర్ఘటన చోటుచేసు కుంది. బోయేర్ కాళిదాస్ (30) మంచిర్యాలలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం ఇద్దరి మృతదేహాలు గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకులు, బంధువులు, గ్రామస్థుల రోదనలతో ఊరంతా కన్నీరుమున్నీరుగా విలపించింది. గుండాయిపేటను రెండు నెలలుగా జ్వరాలు వదలడం లేదు. తగ్గినట్లే తగ్గి మళ్లీ ప్రబలుతున్నాయి. డెంగీ, టైఫాయిడ్ జ్వరాలతో బాధపడుతున్న బాధితులకు ప్రభుత్వ వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. దీంతో బాధితులు స్థానిక వైద్యులను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి చేయిదాటాకే ఇతర ఆసుపత్రుల బాట పట్టి ప్రాణాలు కోల్పోతున్నారు. నాన్నా.. నన్ను కాపాడు'.. అన్న పూజ మాటలు ఆ తండ్రి గుండెలను కలిచి వేస్తోంది. ఆ మాటలు అన్న కాసేపటికే.. పూజ మృతి చెందడంతో ఆ తండ్రి విలవిల లాడిపోతున్నాడు.ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గుండాయిపేటకు చెందిన పూజ (16) సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో టెన్త్ చదువుతోంది. వారం క్రితం తండ్రికి ఫోన్ చేసి 'జ్వరమొచ్చింది. కాళ్లూ చేతులు గుంజుతున్నాయ్ నాన్నా. ఇంటికి తీసుకుపో' అని చెప్పింది. తండ్రి వివిధ ఆస్పత్రుల్లో వైద్యం చేయించినా తగ్గలేదు. శనివారం హైదరాబాద్ కు తరలిస్తుండగా 'నాన్నా.. నన్ను కాపాడు' అంటూ తండ్రి చేయి పట్టుకుని వేడుకుంది. అయినా దేవుడు కరుణించలేదు. కాసేపటికే ప్రాణాలు వదిలింది. దీంతో ఆ తండ్రి తీవ్ర మనోవేదనకు గురయ్యాడు..

# తిరుమల శ్రీవారి సేవలో ఏపీ మంత్రులు

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ఏపీ మంత్రులు దర్శించుకున్నారు. ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా?.. ఆలయ అధికారులు శ్రీ వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ?. గత ప్రభుత్వ హయాంలో 30 ఏళ్లు వెనక్కు వెళ్లామన్నారు. గత ప్రభుత్వ పాలనలో భూములన్నీ అన్యాక్రాంతం అయ్యాయని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు సనాహాలు చేస్తున్నామని తెలిపిన ఆయన?.ఈ సదస్సులో తమకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు తెలియజే యొచ్చన్నారు. 16వ తెదీ నుంచి 45 రోజులు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గత పాలకులు యాక్ట్ లను దుర్వినియోగం చేసి? వారికి గిట్టని వారి భూములను సైతం నిషేధిత జాభితాలో చేర్చారని ఆరోపణలు చేశారు. అలా చేసిన భూములను 20% రేటుకే కొనుగోలు చేయడం లాంటి దౌర్జన్యాలకు పాల్పడ్డారని విమర్శలు గుప్పించారు. మూడు నెలల పాటు భూములపై విచారణ కొనసాగిస్తామన్నారు. భూనులు చాలావరకు అన్యాక్రాంతం అయ్యాయని తెలియజేశారు. భూములు అన్యాక్రాంతం చేసిన వారిలో మాజీ మంత్రులు, బడా నేతలు ఉన్నారని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ?..గడిచిన ఐదేళ్లలో ఒక మెగావాట్ ఉద్యుత్ ఉత్పత్తి కూడా జరగలేదన్నారు. 24 గంటల పాటు పరిశ్రమలకు, ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యుత్, ఉద్యుత్యోత్పత్తి పెంచడమే మా ప్రథమ ధేయమని స్పష్టం చేశారు. దేవుని ఆశీర్వాదంతో వర్షాలు విస్తారంగా కురిసి నదులు పరవళ్లు తొక్కుతున్నాయన్నారు. శ్రీశైలంలో ఉద్యుత్యోత్పత్తి ప్రారంభం అయిందని స్పష్టం చేశారు.

## రామచంద్రాపురంలో పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసన


**కోనసీమ** రామచంద్రపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో సమస్యలు పరిష్కరించాలని పాలిటెక్నిక్ కాలేజీ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని పాలిటెక్నిక్ కాలేజీ మార్చడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసనకు దిగారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ 2014 లో కృత్తివెంటి పిర్రాజు పంతులు ఎండోమెంట్ భవనములో తరగతులు ప్రారంభించారు. మొదట్లో పాలిటెక్నిక్ కాలేజీలో సుమారు 400 మంది విద్యార్థులు ఉండేవారు. ఇప్పుడు కాలేజీలో సౌకర్యాలు లేక ఏఐ సి టి నిబంధన ప్రకారం 120 విద్యార్దులు ఉన్నారు. వీరికి కనీసం తాగడానికి నీళ్లు లేక, తరగతుల గదులు లేక, పర్మినెంట్ లెక్చరర్స్ లేక, అనేక సమస్యలతో పాలిటెక్నిక్ కాలేజీ నడుస్తుంది. గత ఆరు సంవత్సరాల క్రితం నూతన భవన కోసం అగ్రహారం దగ్గర ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ నిర్మాణం చేస్తున్నారు . నేటికీ ఈ భవనం పూర్తి కాలేదు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని తక్షణమే నిర్మాణం పూర్తి చేయవలసిన అవసరం ఉంది.

కాలేజీ కి ప్రత్యామ్యాయం చూపించకుండా కొంతమంది అధికారులు దీనిని మార్చాలని చూస్తున్నారు. 2022 సంవత్సరంలో ఎండోమెంట్ భవనంలో డిగ్రీ కాలేజీలకి తరగతి గదులు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి వేరొక చోట 5 ఎకరాల స్థలం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రభుత్వ ఇచ్చిన భూములు లో కట్టకుండా కృత్తివెంటీ పంతులు ఎండోమెంట్ భవనంలో కట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికైన సంబధిత అధికార్లు స్పందించి తగు నిర్ణియం తీసుకోవాలి విధ్యార్దులు కోరుతున్నారు.ఈ కార్యక్రమం పిడిఎస్యు కర్యదర్శి బి.సిద్దూ తదితర్లు పాల్గొన్నారు.

# రజనీకాంత్‌తో నటించడం అంటే..

# జ్వరం వచ్చేసింది

## - వేట్టయ్యన్ హీరోయిన్ దుషార విజయన్






సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందిస్తున్న 'వేట్టయ్యన్'లో యువ నటి దుషార విజయన్ ఛాన్స్ దక్కించుకుంది. ఇటీవలే సినిమాలో తన పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకోగా డబ్బింగ్ కూడా పూర్తి చేసింది. ఈ అవకాశంపై ఆమె స్పందించింది. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అ షూటింగ్ సమయంలో జరిగిన తన అనుభవాలను పంచుకుంది. 'వేట్టయ్యన్' చిత్రంలో తలైవర్‌తో కలిసి నటించాననే గర్వంతో పాటు భయం ఏర్పడింది. షూటింగ్‌కు ముందు రోజు ఏకంగా జ్వరమే వచ్చింది. ఆయనతో కలిసి నటించే సమయంలో ఒక వైపు జ్వరం, మరోవైపు ముచ్చెమటలు పట్టాయని తెలిపింది. పట్టరాని సంతోషం.. మరోవైపు భయం, ఆందోళన. ఈ రెండింటిని ఏక కాలంలో అనుభవించాను. అలాంటి మానసికస్థితిలో రజనీతో కలిసి నటించాను. ఇది ఒక కలగానే ఉంది. అలాగే, ఫహద్ ఫాజిల్‌తో కలిసి 'వేట్టయ్యన్' కోసం కలిసి చేయడం కూడా గొప్ప అనుభూతిగా ఫీలవుతున్నాను. అందుకే 'రాయన్' తరహాలోనే 'వేట్టయ్యన్' మూవీ కూడా నా కెరీర్‌లో నిలిచిపోతుంది' అని పేర్కొన్నారు. 'బోదై ఏరి బుద్ధి మారి' చిత్రం ద్వారా 2019లో చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది నటి దుషారా విజయన్. ఆ తరువాత పా.రంజిత్ దర్శకత్వం వహించిన 'సార్పట్టా పరంబరై' చిత్రంతో నటిగా మంచి పేరు తెచ్చుకోవడంతో అవకాశాలు వరుస కట్టాయి. అలాగే 'నక్షత్రం నగర్గిరదు', 'కళువేత్తి మూర్కన్', 'అనీతి' వంటి చిత్రాల్లో నటించింది ఇటీవలే ధనుష్ హీరోగా వచ్చిన 'రాయన్' చిత్రంలో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'వేట్టైయాన్' లో, విక్రమ్ 'వీర ధీర శూరన్' చిత్రంలోనూ నటిస్తోంది.

# స్త్రీ-2 అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డు

## - స్టార్ హీరోల సినిమాలను మించి అంచనాలు




రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా అమర్‌కౌశిక్ తెరకెక్కించిన కామెడీ హారర్ చిత్రం 'స్త్రీ 2' . ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పుడు దీనికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. హిందీలో అడ్వాన్స్ బుకింగ్స్‌లో స్టార్ హీరోల సినిమాలను దాటేసింది. తాజాగా 'స్త్రీ 2' సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా.. బాలీవుడ్‌లో 'ఫైటర్', 'కల్కి 2898 ఏడీ'ల అడ్వాన్స్ బుకింగ్స్‌ల కలెక్షన్లను అది దాటేసింది. ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా వచ్చినట్లు చిత్రబృందం పేర్కొంది. ఇదిలాగే కొనసాగితే.. తొలిరోజు కలెక్షన్లు కూడా ఈ సినిమాలను దాటేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. బాలీవుడ్‌లో ఆగస్టు 15న విడుదల కానున్న చిత్రాలన్నిటి అడ్వాన్స్ బుకింగ్స్ కంటే 'స్త్రీ 2'కే ఎక్కువ రావడం విశేషం. 'స్త్రీ 2' విషయానికొస్తే.. ఒకవైపు భయపెడుతూనే మరోవైపు నవ్వుల్లో ముంచెత్తేవిధంగా తెరకెక్కించారు. 2018లో వచ్చిన 'స్త్రీ' మూవీకి ఇది సీక్వెల్. ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ఇటీవల విడుదలైన మూవీ ట్రైలర్ సినీప్రియుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. దీనితో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెరిగాయి. చిత్రబృందం అభిమానుల కోసం ఆగస్టు 14న ప్రత్యేక ప్రివ్యూ షోలను ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించింది.

# మళయాళ బ్యూటీల

# నటపథం


## పాత్ర చిన్నదైనా నటనకు సై





మలయాళ చిత్రపరిశ్రమకు చెందిన పలువురు యువ హీరోయిన్లు తమిళ చిత్రాల్లో నటించేందుకు ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. హీరో, దర్శకుడు, నిర్మాత, నిర్మాణ సంస్థ, ఆ సినిమాలో నటించే సహ నటీనటులు ఎవరు? ఇలా ఏ ఒక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, స్టోరీకి అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. ఆ పాత్ర చిన్నదా? పెద్దదా? అనే విషయాన్ని కూడా వారు పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో నిఖిలా విమల్ , అన్నా బెన్, రజీషా విజయన్, పార్వతి తిరువోతులను ప్రధానంగా చెప్పుకోవచ్చు. 'వాళై' (÷ఎజీజీళిరజీతి) చిత్రంలో నటించిన నిఖిల, 'కొట్టుకాలి' మూవీలో నటించిన అన్నా బెన్ , తంగలాన్ సినిమాతో పార్వతి అచ్చం గ్రామీణ మహిళలుగా మారి తమ నటనతో ప్రాణం పోస్తున్నారు. ఈ సినిమాలు విడుదలైన తర్వాత ఈ ముగ్గురు యువ హీరోయిన్లు తమ పాత్రల్లో జీవించారంటూ ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తారని ఆయా చిత్ర యూనిట్ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా తమిళ చిత్రపరిశ్రమలో ఇతర భాషలకు చెందిన హీరోయిన్లు ఆధిపత్యం చెలాయిస్తుంటారు. కోలీవుడ్ దర్శకులు సైతం అందానికి ప్రాధాన్యత ఇవ్వకుండా నటీనటుల ప్రతిభకు పెద్దపీట వేసి హీరోయిన్లను ఎంపిక చేస్తుంటారు. ఆ కోవలోనే మాలీవుడ్‌కు చెందిన యువ కథానాయికలకు దర్శకులు అవకాశాలు ఇస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. అలా వచ్చిన అవకాశాన్ని కూడా ఈ యువ హీరోయిన్లు సద్వినియోగం చేసుకుంటూ సినీ రంగంలో స్థిరపడిపోతున్నారు.

# కంగువ ట్రైలర్ విడుదల




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ కంగువ. సూర్య 42వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కంగువ ట్రైలర్ రానే వచ్చింది. మేకర్స్ నేడు ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఓ రహస్యమైన ద్వీపంలో గిరిజనులందరినీ నియంత్రించేందుకు క్రూరమైన అధిరన్, అతని గ్యాంగ్ దురాగతాలతో మొదలైంది.బాబీ డియోల్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో శక్తివంతమైన పాత్రలో కనిపిస్తుండగా.. అతడి గ్యాంగ్ నుంచి అమాయక ప్రజలను రక్షించేందుకు సూర్య ఎంట్రీ ఇచ్చే సన్నివేశాలు రోమాలు నిక్కపొడుచుకునేలా సాగుతూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు. కంగువ రెండు పార్టులుగా రాబోతుండగా.. కంగువ పార్టు 1 ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే లాంచ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీకి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది.

# నిర్మాత నీహారికకు

# మహేశ్‌బాబు అభినందనలు

## త్వరలోనే కమిటీ కుర్రోళ్లు సినిమా చూస్తానని హామీ






ఇటీవల థియేటర్లలో విడుదలై మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'మౌత్ టాక్ బాగా వస్తుండడంతో బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. మంచి ఫ్యామిలీ స్టోరీతో కుటుంబ ప్రేక్షకులను, యవతను బాగా ఆకట్టుకున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుని వీలేజ్ హ్యాపీడేస్ అనే పేరును సంపాదించుకోవడం విశేషం. మెగా డాటర్ నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై ఈ చిత్రం రూపొందగా యదు వంశీ దర్శకత్వం చేశారు. విడుదలైన ప్రతి చోటా సినిమాకు ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీల అప్రిషియేషన్స్ కూడా అందుకుంటోంది. తాజాగా సూపర్ స్టార్ మహేష్ 'కమిటీ కుర్రోళ్ళు' చిత్ర యూనిట్‌ను సోషల్ మీడియా ద్వారా అభినందించారు. 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు సంబంధించి మంచి విషయాలు విన్నాను. తొలి చిత్రంతో నిర్మాతగా సక్సెస్‌గా సాధించిన నిహారిక కొణిదెలకు అభినందనలు. సినిమాలో సక్సెస్‌లో భాగమైన చిత్ర యూనిట్‌కు అభినందనలు. సినిమాను త్వరలోనే చూస్తాను' అంటూ మహేష్ తెలియజేశారు.కమిటీ కుర్రోళ్ళు' చిత్రంలో సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ ప్రేక్షకులు సినిమాను ఆదరించారని ..రానున్న రోజుల్లో కలెక్షన్స్ మరింత పెరుగుతాయని ట్రేడ్ వర్గాలంటున్నాయి.

PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.